## పైప్ లీకేజీ.. పట్టించుకోరేం?



తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 03 జనవరి 2025 | పేజీలు-18

# తొలి విద్యా ఉద్యమ ధీర వనిత
# సావిత్రి బాయి పూలే



తరతరాలుగా దళిత బహుజనులకు,మహిళలకు అగ్రవర్ణ స్త్రీల కు సైతం విద్యను నిరాకరించిన మనువాదం పై తిరుగుబాటు చేసి దేశంలో మొట్టమొదటి సారి మహిళలకు దళిత బహుజనులకు విద్యను నేర్పిన ధీర వనిత సావిత్రి బాయి పూలే ఆధునిక తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో చిర స్థాయిలో నిలిచించింది. మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన కుల మత వ్యవస్థ ల పునాదిగా వస్తున్న సంప్రదాయం, కట్టుబాట్లు ,అచారాలు, దేవుడు,దయ్యాలు తదితర మూఢనమ్మకాల ముసుగులో మెజారిటీ ప్రజలకు హైందవ సంస్కృతి అక్షరాలను నిషేధించింది. అందుకే హిందుత్వానికి పునాది అయిన మనుఅధర్మ అశాస్త్రీయ వాదులు విద్యాబుద్ధులు నెర్పె దళిత ఉపాధ్యాయుల పై విద్యాలయాలలో దాడులకు తెగబడుతున్నారు



## స్వచ్ఛంద సంస్థలు ట్రస్టుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడం అభినందనయం

స్వచ్ఛంద సంస్థలు, ట్రస్ట్ ల ద్వారా గ్రామీణ ప్రాంతాల లో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడం అభినందనీయం

మాజీ ఐపీఎస్ అధికారి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

ఉచిత వైద్యా శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రజనీ సాయిచంద్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు



## కమ్యూనిస్టు పార్టీ సైద్ధాంతిక తత్వవేత్త ఏబి.బర్ధన్

అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 3 భూ పోరాట కేంద్రంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ బి బర్ధన్ 9వ వర్ధంతి



# తొలి విద్యా ఉద్యమ ధీర వనిత సావిత్రి బాయి పూలే

**చిన్నకోడూర్, జనవరి 1(ప్రజా జ్యోతి):** తరతరాలుగా దళిత బహుజనులకు,మహిళలకు అగ్రవర్ణ స్త్రీల కు సైతం విద్యను నిరాకరించిన మనువాదం పై తిరుగుబాటు చేసి దేశంలో మొట్టమొదటి సారి మహిళలకు దళిత బహుజనులకు విద్యను నేర్పిన ధీర వనిత సావిత్రి బాయి పూలే ఆధునిక తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో చిర స్థాయిలో నిలిచించింది. మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన కుల మత వ్యవస్థ ల పునాదిగా వస్తున్న సంప్రదాయం, కట్టుబాట్లు ,అచారాలు, దేవుడు,దయ్యాలు తదితర మూఢనమ్మకాల ముసుగులో మెజారిటీ ప్రజలకు హైందవ సంస్కృతి అక్షరాలను నిషేధించింది. అందుకే హిందుత్వానికి పునాది అయిన మనుఅధర్మ అశాస్త్రీయ వాదులు విద్యాబుద్ధులు నెర్పె దళిత ఉపాధ్యాయుల పై విద్యాలయాలలో దాడులకు తెగబడుతున్నారు.కొటగిరి మల్లికార్జన్ సార్ నుండి తుక్కుగూడ రాములు సార్ ల వరకు మతం,దేవుడు ముసుగులో తమ దౌర్జన్యాలను కొనసాగిస్తున్నారు.మాతృ దెవొ... భావ,పిత్రు దెవొ భావ...అచార్య దెవొ భావ అని తల్లిదండ్రులతో సమాన గౌరవం ఇచ్చె ఉపాధ్యాయులు పై అయ్యప్ప స్వాముల ముసుగులో బిజెపి,విశ్వహిందు పరిషత్,భజరంగ్ దళ్ భావాజలంతో తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్ స్కూల్ గజిటెడ్ హెచ్ యం రాములు సార్ పై దాడి చేశారు. సావిత్రి బాయి సృష్టించిన విద్యావిప్లవం పై జరిగిన దాడిగా పరిగణించాలి.దళిత బహుజనులు, మహిళలు విద్య నెర్చుకొరదాని నాడు బ్రహ్మణులు సావిత్రి బాయి పూలే పై దాడి చెసిన వారసత్వాన్ని ఆధునిక మను వాద గుండాలు కొనసాగిస్తున్నారు.దళితులు, మహిళలు చదువుకొకుడదని,జ్ఞానాన్ని పొందవద్దని,గౌరవంగా,సమానంగా జివించడాన్ని నాటి నుండి నేటి వరకు మనువాదులు తమ దౌర్జన్యాల పరంపరను కొనసాగిస్తున్నెవున్నారు.అదె సమయంలో సావిత్రి బాయి నుండి నేటి వరకు మనువాదుల దౌర్జన్యాలను వ్యతిరేకిస్తు ప్రతిఘటిస్తునే వున్నారు.

1818 లో మహరాష్ట్ర ను పరిపాలిస్తున్న పిష్వా బ్రహ్మణ మనువాద పాలకులను మహర్ సైనికుల ఓడించిన భీమావకొరెగామ్ యుద్ద కాలంలో సరిగ్గా 194 సంవత్సరాల కింద 1831 జనవరి 3 న పేద రైతు తొటమాలి కుటుంబం లో చదువులతల్లి సావిత్రి బాయి జన్మించినది.

సావిత్రి బాయి చిన్న నాటి నుండి దైర్యశాలి అని ఆమె జీవిత చరిత్ర చెపుతుంది. ఆడుకునె వయస్సులో ఒక పెద్ద పిల్లవాడు చిన్న పిల్ల వాడి చెతిలో వున్న గులాబీ పువ్వు గుంజుకొగ చిన్న పిల్లవాడి ఏడ్పును గమనించి పెద్ద పిల్ల వాడితో పువ్వు తిరిగి ఇవ్వు మంటె నువ్వు వాడి అక్క వా అంటే కాదు తల్లి ని అని పువ్వు తిరిగి ఇప్పించినది.చిన్న వయస్సులో లో గురి పెట్టి చింత,మామిడి కాయలను కొట్టిన గురి మనువాద పితృ స్వామ్య అగ్రవర్ణ వ్యవస్థ పై గురి పెట్టింది.పక్షుల గుండ్ల ను తింటున్న పాము ను చంపి పెద్దల ప్రశంశలను పొందింది.పెద్ద గైన తర్వాత విష నాగుపాము ల బుసగొడతున్న కుల వ్యవస్థ పై తిరగబడినది.

తొమ్మిది ఏళ్ళ వయస్సులో నే సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతి రావు పూలే తో బాల్యవివాహం జరిగింది. తదనంతర కాలంలో బాల్యవివాహలనలకు వ్యతిరేకంగా పొరాడినది. మహాత్మా జ్యోతి రావు పూలే నిర్వహించిన మహత్తర సామాజిక విప్లవొద్యమంలో భర్త భుజం భుజం కలిపి పొరాటం లో భాగస్వామ్యం అయి భర్త చాటు బార్యగా కాక సమానత్వ ఉద్యమంలో కీలక పాత్ర పొషించిచారు.విద్యలేనిదె బహుజనులకు జ్ఞానం లేదని పూలే ప్రారంభించిన సత్యశోధక్ సమాజ్ ఉద్యమంతో భాగస్వామ్యం అయి భర్త వద్ద చదువు నేర్చుకున్నది.1848 లో ఉపాధ్యాయ శిక్షణ పొంది తొలి మహిళ టిచర్ గా మారి విద్య నిరాకరించబడ్డ మహిళలకు పాఠశాలలు ప్రారంభించి విద్య నేర్పినది. 1848 జనవరి 1 నాడు పూణే మురికివాడల్లో ప్రారంభించిన పాఠశాల ల సంఖ్య 52 కు పెరిగాయి.ఇందులో దేశంలో మొట్టమొదటి సారి అస్పృశ్యులైన దళితలకు పాఠశాల ను ప్రారంభించి దళితులకు చదువు చెప్పి చరిత్ర సృషించారు.విద్యా ఉద్యమాన్ని పదునెక్కించారు. సావిత్రి బాయి బ్రహ్మణ మహిళలకు చదువు చెప్పడం జీర్ణించుకొలెని బ్రహ్మణులు పాఠశాలకు వెళ్ళె దారిలో పేడ,రాళ్ళతో కొట్టి ఆవమానించిన దైర్యం సడలకుండా చదువు చెప్పినారు.పాఠశాలకు వెళ్ళె సమయంలో మరొక చీరను వెంట తీసుకొని పేడ పడిన చీరను మార్చుకొని మహిళలకు,బహుజనులకు విద్యను అందించారు .ఈ సమయంలో అనేక వెధింపులు దాడులకు గురైనది. నా విధిని నేను నిర్వహిస్తున్నానని ప్రకటించినది.ఒకడు నిత్యం వేధిస్తుండటంతో వాడి చెంపను చెల్లుమనిపించి దాడులను ప్రతిఘటించిన ధిరవనిత..ఇ విద్య ఉద్యమానికి అనేక మంది సహయ సహకారాలు అందించారు. భర్తలు చనిపొయిన బార్యను భర్త చితిలో నే కాల్చే అమానవియమైన విష సంస్కృతి ని ప్రతిఘటించింది.వారికి ఆశ్రయం కల్పించి తిరిగి జివితంలో నిలబెట్టారు.ఒంటరి స్త్రీల కు చదువు నేర్పారు.భర్తలు మరణించిన బార్యలకు కాన్పులు చెసి తల్లి పిల్లలను కాపాడారు. పునర్వివివాహం చెసినది. 1860 లో వితంతులకు . గుండు చేయబొమని క్షవరులతో సమ్మె చెసినది.స్వంత పిల్లలను కనకుండా ఒ బ్రహ్మణ అనాధ అయిన యశ్వంత్ ను పెంచి పెద్ద చెసి వైద్యడిగా మార్చారు. 1896 లో మహరాష్ట్ర లో కరువు కటాకాలు,భయంకరమైన ప్లెగు వ్యాధి తో అల్లాడుతున్న ప్రజలకు సేవలు చేశారు 2000 వేల మంది ఆకలి తీర్చి ఆశ్రయం కల్పించారు. చివరకు ప్లెగు వ్యాధి సొకి మహతల్లి సావిత్రి బాయి పూలే కనుమూసినది. సావిత్రి బాయి జయంతి జనవరి 3 నాడు మహిళ ఉపాధ్యాయ దినొత్సవం గా నిర్వహించాలి.ఇప్పటికె అనెక సంస్థలు ,సంఘాలు సావిత్రి బాయి జయంతిని ఉపాధ్యాయ దినొత్సవం గా నిర్వహిస్తున్నాయి.సావిత్రి బాయి అందించిన నవ సమాజ పొరాట స్పూర్తి ని కొనియాడుతున్నారు. 1997 లో నాటి భారత ప్రభుత్వం సైతం గుర్తుగా తపాళ బిళ్ళలను విడుదల చెసినది.పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రి బాయి పూలే పేరు పెట్టారు. సామాజిక విప్లవ కారిణి సావిత్రి బాయి పూలే బాటలో పయాణించి అసమానతలు లేని నవసమాజం నిర్మించుకొవాలి.నాణ్యమైన కామన్ విద్యావిధానాన్ని సాధించుకొవడమె సావిత్రి బాయి పూలేకు నిజమైన నివాళి అవుతది. ..

**దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్). జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి. శంకర్..**

**సెల్ ..9441131181**

# స్వచ్ఛంద సంస్థలు ట్రస్టుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడం అభినందనయం

**(ప్రజాజ్యోతి జనవరి 02/తలకొండపల్లి)**

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో ప్రస్తుత ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందుతున్నాయని మాజీ ఐపీఎస్ అధికారి, బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్లిమాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే లిసబితా ఇంద్రారెడ్డి లు అన్నారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కామినేని ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ విడుదల రజిని సాయిచంద్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో నాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నలుదిక్కుల నాలుగు అత్యాధునిక టీమ్స్ ఆసుపత్రులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించిన ఘనత గత ప్రభుత్వానిదేనన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరత తీవ్రంగా బాధిస్తుందన్నారు. బస్తి దవాఖానాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు గ్రామాల్లో దవఖానాలను ప్రారంభిస్తే ప్రస్తుత ప్రభుత్వం బస్తీ, పల్లె దవఖానాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. గ్రామాల్లో ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగపరుచుకొని ఆరోగ్యంగా ఉల్లాసంగా జీవించాలని కొనియాడారు.




ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు విద్య, వైద్యం అందిన నాడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు ఆరోగ్యంగా జీవించడం వారి హక్కు అని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యాలను కాపాడాలని గుర్తు చేశారు. సుమారుగా 650 మంది రోగులను వైద్యులు ఉప్పల అఖిల్, ఉప్పల అనిల్, మాధవిలు కామినేని ఆసుపత్రి వైద్య సిబ్బంది సహకారంతో పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ గుప్తా, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్,గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా లను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి,వైస్ ఎంపీపీ ఆనంద్,కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ,మాజీ ప్రజా ప్రతినిధులు నరేందర్ రెడ్డి,అశోక్,నిర్మల శ్రీశైలం గౌడ్, రమేష్,కిష్టా నాయక్,పరమేష్,సురేష్, మహేష్,మహేష్,మహేష్,గంప శ్రీనివాస్, అంజి,శ్రీకాంత్,రాఘవేందర్,నరసింహ, రాములు తదితరు పాల్గొన్నారు.

## పాస్ పోర్ట్ మిస్సింగ్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు

వనపర్తి ప్రతినిధి, జనవరి 02(ప్రజా జ్యోతి):

పని నిమిత్తం బయటకు వెళ్ళి ఇంటికి నడుచుకుంటూ పోతుండగా పాస్ పోర్ట్, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్స్ పోయాయని బాధితురాలు ఆస్పియా వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.వనపర్తి పట్టణం శ్వేత నగర్ కాలనీకి చెందిన ఆస్పియా డిసెంబర్ 29న పని నిమిత్తం బయటకు వెళ్ళి ఇంటికి నడుచు కుంటూ వెళుతుండగా పాసుపోర్ట్, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్స్ మిస్ అయ్యాయని బాధితురాలు వాపోయారు. డిసెంబర్ 30న బాధితురాలు వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పాస్ పోర్ట్, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్స్ ఉన్నాయని, ఎవరికైనా దొరికితే 9440239054 నంబర్ కు సమాచారం ఇవ్వగలని మనవి చేశారు.


Date: 30.12.2024,
Wanaparthy.

To,
The Sub-Inspector garu,
Police Station,
Wanaparthy Town & District

Subject: Loss of Passport - Report and Request for FIR

Respected Sir,

I, Asfia, resident of 21-28/7/2, Swetha Nagar, Wanaparthy, report the loss of my passport. The passport and other important documents went missing while I was moving to my house on 29-12-2024.

I kindly request you to register an FIR for the lost passport and provide me with a copy. This will enable me to apply for a replacement passport.

Thank you.

Sincerely,

## పైప్ లీకేజీ.. పట్టించుకోరేం..?

- రెండు నెలలుగా వృథాగా పోతున్న నీరు
- విద్యార్థులు రోగులకు అన్నది అభ్యర్థులు



పాఠశాల గేట్ ఎదుట నిలిచిన నీరు



పాకుడు పట్టిన ఆరోగ్య ఉప కేంద్రం

జహీరాబాద్,జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గ ఝరాసంగం మండలంలోని వనం పల్లి గ్రామంలో రెండు నెలలుగా పైప్లైన్ లీకేజీ అవడం వల్ల తాగునీరు వృథాగా పోతోంది. గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేం ద్రం, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనాలు పక్కపక్కనే ఉన్నాయి. వాటన్నింటికీ ప్రహరీ నిర్మించి గేటు ఏర్పాటు చేశారు. బోరుబావి నుంచి మిషన్ భగీరథ ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చారు. అక్కడి నుంచి గ్రామానికి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. మధ్యలో రెండు చోట్ల పైప్లోన్ చీకేజీలు అవుతుండ టంతో పాఠశాల ప్రధాన గేట్ నుంచి నీరు పారుతుంది. ఫలితంగా విద్యార్థులు, చిన్నారులు. రోగులు ఇబ్బందులు పడుతున్నారు. బండరాళ్లను నీటి మధ్యలో వేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. సమస్య పరిష్కరించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు కలుషితమై వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు అందోళన చెందుతున్నారు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధి కారులు స్పందించి లీకేజీలను జరిక ట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కమ్యూనిస్టు పార్టీ సైద్ధాంతిక తత్వవేత్త ఏబి.బర్ధన్

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 02( ప్రజా జ్యోతి )

అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 3 భూ పోరాట కేంద్రంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ బి బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి,ఈ సందర్భంగా సీపీఐ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ కామ్రేడ్ ఏబీ బర్ధన్ తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలను అనుసరించి ప్రజలతో కార్యకర్తలతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు.బర్ధన్ విద్యార్థి దశ నుంచి ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని,1980, 90దశకంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం బర్ధన్ పోరాట యోధులకు ఉపరాష్ట్రపతి పదవిని తీసుకోకుండా సున్నితంగా తిరస్కరించారన్నారు,తన జీవితం ప్రజలు, పార్టీ కార్యకర్తలతోనే ముడిపడి ఉంటుందని చెప్పడం బర్ధన్ నిస్వార్థతకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా



ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్, ఏఐటియుసి అబ్దుల్లాపూర్ మెట్టు మండల అధ్యక్షులు దాసరి ప్రసాద్ ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కేతరాజు నర్సింహ్మా, సైదులు ముదిరాజ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ నాయక్, యాదిగిరి, వీరేష్, శంకర్ నాయక్, నరసింహ, మహిళా సమైక్య నాయకురాలు రంగారెడ్డి జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు,కాటి అరుణ, దేవమ్మ, సుభద్ర, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలి

- రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి
- తెలంగాణ రాష్ట్ర యూత్
- కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి

దుబ్బాక,ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచిన సంధర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, దుబ్బాక మున్సిపల్ యూత్ ఉపాధ్యక్షులు కడవెరుగు గోపి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా దుబ్బాక నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గెలుపు పొందిన కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ని శాలువాతో సత్కరించి అభినందించారు. యువత రాజకీయాల్లో రాణించి



రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. యువతకు ఎల్లప్పుడూ తన సహాయ, సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.

## గతంలో భారత్ జాడో పాదయాత్రలో రాహుల్ గాంధీకి సాక్షర భారత్ కోఆర్డినేటర్లు వినతి పత్రం ఇచ్చిన ఫలితం దక్కేన..

- సాక్షర భారత్ కోఆర్డినేటర్లను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలి
- భారత్ జోడోయాత్రలో రాహుల్ గాంధీకి ఇచ్చిన వినతి పత్రం కలలను నెరవేర్చాలి
- సాక్షర భారత్ కోఆర్డినేటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చల్ల సంతోష్ కుమార్

చిన్నకోడూర్ ,జనవరి1( ప్రజా జ్యోతి):

గతంలో భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీకి సాక్షర భారత్ కోఆర్డినేటర్లు సంగారెడ్డిలో జరుగుతున్న భారత్ జోడోయాత్రలో భాగంగా రాహుల్ గాంధీకి సాక్షులు కోఆర్డినేటర్ల రాష్ట్ర అధ్యక్షులు సురేష్ కుమార్ , కోఆర్డినేటర్లు,రాహుల్ గాంధీకి వినతి పత్రం అందజేశారు 2018 మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం తొలగించిన సాక్షర భారత్ గ్రామ మండల కో ఆర్డినేటర్లను తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని లేదా ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది, గతంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ మాట తప్పకుండా మీ సమస్యలపై కేంద్రం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కోఆర్డినేటర్లను న్యాయం జరిగేలా చూస్తామని అదే విధంగా రాబోయే మన ప్రభుత్వంలో మీకు వంద శాతం న్యాయం జరుగుతుందని చెప్పి ఒక స్పష్టమైన హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి. మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి



అనలోచిత నిర్ణయం వలన రోడ్డున పడ్డామని. తప్పకుండా కోఆర్డినేటర్లు ఆదుకోవాలని. గతంలో రాహుల్ గాంధీ గతంలో వివరాలు ఇప్పుడున్న ముఖ్యమంత్రికి వివరించడం జరిగిందన్నారు. సాక్షర భారత్ కో ఆర్డినేటర్లను ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వీధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

**- పాఠశాల వ్యవస్థాపకులు వెంకటయ్య**

**జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)**

నియోజకవర్గ పట్టణ కేంద్రంలో గల స్థానిక మాణిక్ ప్రభు మందిరంలో 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల యొక్క క్యాలెండర్ ని విడుదల చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ట్రస్మా అధ్యక్షులు కృష్ణారెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డి మోహన్ రెడ్డి విచ్చేశారు. ప్రత్యేక అతిధులుగా బెండి రాచప్ప, నాగన్న పంతులు, అలాగే రిటైర్డ్ టీచర్ కౌలాస్ మహాదేవ్ విచ్చేశారు. జహీరాబాద్ ట్రస్మా అధ్యక్షులు కృష్ణా రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరముల నుండి పాఠశాల ఎంతో అభివృద్ధి పథంలో నడపటం లో వెంకటయ్య కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. 1984 వ సంవత్సరంలో 16 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల దినదిన అభివృద్ధి చెందుతూ సుమారుగా 500 మంది విద్యార్థులతో పట్టణంలో మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో మాణిక్ ప్రభు పాఠశాల ఎప్పుడు ముందుంటుందని అన్నారు. అలాగే పాఠశాల వ్యవస్థాపకులు వెంకటయ్య మాట్లాడుతూ 1984 వ సంవత్సరంలో వీధి ప్రజల సహకారంతో 16 మందితో ప్రారంభమైన పాఠశాల 40 సంవత్సరాలు పూర్తయినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగస్తులుగా స్థిరపడటం డాక్టర్లుగా మరియు సినీ యాక్టర్లుగా మా పాఠశాల విద్యార్థులు ఉండడం ఎంతో సంతోషమని అన్నారు. అలాగే మాణిక్ ప్రభు పాఠశాల స్థాయిని గుర్తించి కీర్తిశేషులు ఎంపల్లి ఈరన్న ఈ పాఠశాలకి ఒక ఎకరం స్థలం



విరాళంగా ఇవ్వడం జరిగింది అన్నారు. అలాగే వీధి ప్రజల సహకారం ఉందని వారికి మా పాఠశాల యజమాన్యం ప్రత్యేకంగా రుణపడి ఉంటుందని చెప్పారు. 40 సంవత్సరాలు పూర్తి చేసుకొనుటకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఆ సందర్భంలో పాఠశాల యొక్క క్యాలెండర్ను విడుదల చేయడం జరిగింది అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ఎంపల్లి మల్లికార్జున్ పాఠశాల కార్యదర్శి కొత్త కాపు సుభాష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం శివశంకర్ మధు అరుణ కల్పన నాగలక్ష్మి అనిత సువర్ణ సోని మాణిక్యమ్మ సుధా సంధ్య విద్యార్థులు మరియు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్‌గా బిజ్లీ సుధా బాయి

**- ఫరెవర్ బిజినెస్ అవార్డు 2024'లో సత్కారం**

**శేరిలింగంపల్లి,జనవరి 02 (ప్రజాజ్యోతి):**

రాజస్థాన్‌లోని జైపూర్ గల జీ స్టూడియోస్‌లో ప్రతిష్ఠాత్మక ఫరెవర్ బిజినెస్ అవార్డు 2024 ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ అవార్డు (2024)ను హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ రోడ్డు నెంబర్ 3 లో ఉన్న ఎం స్టూడియోకు చెందిన బిజ్లీ సుధా బాయి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు. ఇదే వేదికపై వివిధ రంగాల్లో ఉన్న విశిష్టమైన వ్యక్తులను సన్మానించారు. గత పదిహేను సంవత్సరాలుగా లక్మే, నేచురల్స్, జావేద్ హబీబ్ వంటి సంస్థలతో కలిసి పని చేశారు. పలు ఫ్యాషన్ షోస్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ ప్రయాణంలో లాక్మే వంటి ప్రధాన ఫ్యాషన్ ఈవెంట్‌కు బ్యాక్ స్టేజ్‌లో పని చేసే అవకాశం పొందారు. ఇక్కడ తన నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. హైదరాబాద్‌లోని ఎం స్టూడియో హెయిర్ బ్యూటీ మేకప్ స్టూడియో ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ స్టూడియోలో ఆమె,ఆమె బృందం అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్ తో వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా అద్భుతమైన సేవలు అందిస్తున్నారు. ఈ రంగంపై ఉన్న




ఆసక్తితో తన అనుభవాలను,తాజా ట్రెండ్స్ ను, జ్ఞానాన్ని విస్తృతంగా ప్రజలతో పంచుకోవడానికి ఉత్సాహంగా ఉన్నారు. ఈ ఫరెవర్ బిజినెస్ అవార్డు అనేది మారుతున్న గ్లోబల్ మార్కెట్‌లో అసాధారణ వృద్ధి,స్థిరత్వం, సృజనాత్మకతకు పెద్ద పీట వేయడానికి ఏర్పాటైంది.

# బిర్లా ఓపెన్ మైండ్స్ సౌత్ జోనల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతం

**- 1,000కు పైగా యువ క్రీడాకారుల ప్రతిభ ఆవిష్కరణ**

**శేరిలింగంపల్లి,02 జనవరి (ప్రజాజ్యోతి):**

బిర్లా ఓపెన్ మైండ్స్ తమ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించింది. మూడు రోజుల పాటు సాగిన ఈ స్ఫూర్తిదాయక వేడుకలో,తొమ్మిది పాఠశాలల నుంచి వచ్చిన 1,000కుపైగా విద్యార్థులు బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ,టెన్నిస్ వంటి అనేక క్రీడల్లో పోటీపడి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలు క్రీడా నైపుణ్యాలకు మద్దతు ఇవ్వడంతో పాటు శ్రమశక్తి,సహనశీలత, సహకారం వంటి బిర్లా ఓపెన్ మైండ్స్ విలువలను ఆకళింపు చేయడానికి వేదికగా




నిలిచింది. జోష్‌ఫుల్ పోటీల నుండి విద్యార్థుల మధ్య కృతజ్ఞత భావంతో పంచుకున్న క్షణాల వరకు,ఈ కార్యక్రమం తరగతి గదులకు అటువైపు ఉన్న సంపూర్ణ అభివృద్ధి ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ఈ సందర్భంగా బిర్లా ఓపెన్ మైండ్స్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నిర్వాణ్ బిర్లా ప్రాముఖ్యతను వివరిస్తూ,క్రీడలు వ్యక్తిత్వ నిర్మాణం,సహనశీలత,జట్టుగా పని చేయడం వంటి గుణాలను నష్టాన్ని చూపించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ జోన్ క్రీడల సమావేశాలు యువతలో ప్రాముఖ్యమైన విలువలను మెరుగుపరచడంతో పాటు వారి ప్రతిభను గుర్తించడంలో ముఖ్యమవుతాయి. ఇది కేవలం విజయం కంటే విలువలను వెల్లడించే కార్యక్రమం అని అన్నారు.

# హైదరాబాద్ జిల్లా కార్యవర్గం నూతన సంవత్సర క్యాలండర్



హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ దురిసెట్టి అనుదీప్ ఐఏఎస్ చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కృష్ణా యాదవ్, కార్యదర్శి ఎం ఎ ఖాదర్ డా. ఎన్ సురేందర్, ఏ రాజేందర్, డా సునీత జోషి, ఎంజుల రెడ్డి, మహమ్మద్ గౌస్, వి శ్రీరామ్, డా జె రవికుమార్, జి వెంకట రమణ రెడ్డి, డా బి కుమార్, జి శ్రవణ్ కుమార్ రెడ్డి, జె నర్సింగ్ రావు, డా కె రమేష్, కేంద్ర సంగ నాయకుడు కోటాజీ, డా డి నాగరాజు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ హైదరాబాదు ను ప్యూవర్ సిటీగా తీర్చిదిద్దడంలో అధికారుల పాత్ర ముఖ్య భూమిక పోషిస్తున్నారు, జిల్లా అభివృద్ధిలో ముందుండాలని తెలియజేశారు. ఈ సందర్భగా జిల్లా అధ్యక్షుడు ఎం బి కృష్ణా యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పాలనలో హైదరాబాదు జిల్లా అధికారులందరూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ మెరుగైన సేవలండిస్తరని కోరారు.

# స్వామియే శరణమయ్యప్ప

**- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**అయ్యప్ప భక్తులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నదాన భిక్ష**



**నందిగామ, జనవరి 02(ప్రజాజ్యోతి):**

స్వామియే శరణమయ్యప్ప అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్యాత్మిక చింతనను మునిగిపోయారు. స్వామి భక్తులకు స్వయంగా అన్నదాన భిక్షను పెట్టారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరంలో అయ్యప్ప భక్తులకు అన్నదాన భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలను చేయడంతో పాటు స్వాములకు భిక్ష వడ్డించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వామిని వేడుకుంటూ అయ్యప్ప భక్తి గీతాలతో భజనలతో భక్తులు హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆలయ కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, నందీశ్వర్, ఆలయ పూజారులు తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఎంతో కఠోరమైన నియమ నిబంధనలతో నిష్టతో చేపట్టే అయ్యప్ప దీక్షతో సమాజానికి మంచి జరుగుతుందని అన్నారు. ప్రతి ఏడాది స్వాములకు అన్నదాన భిక్ష చేస్తున్నామని, ప్రతి ఏడాది అయ్యప్ప మాల ధరించడంతో సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లు విరుస్తున్నాయని మంచి జరుగుతుందని అన్నారు.

## జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై,పలు సమస్యల పై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో చర్చించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ శంకర్ నాయక్ గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు శేఖర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కె.యం.ప్రతాప్ నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి



కుత్బుల్లాపూర్ జనవరి 2(ప్రజా జ్యోతి)

నూతన సంవత్సరం సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దలు కె.యం.ప్రతాప్ నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాబు మియా, మాద రమేష్, లక్ష్మణ్, ఉల్లీ వెంకటేష్, ఎల్లమెల్ల సుధాకర్ గౌడ్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఊరెడి మల్లికార్జున్,అంజి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రమ్య, 129 డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అమ్మాజీ, మాజీ వార్డ్ సభ్యురాలు సరస్వతి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దేవ కరుణ, ఉంద్రు శాంత, శోభారాణి, కుత్బుల్లాపూర్ సర్కిల్ - 25 ఎస్.ఎఫ్.ఏలు. తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు ప్రతాప్

## ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్ జనవరి 2(ప్రజా జ్యోతి)



ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లి లోని తన కార్యాలయంలో ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు ముదిరాజ్, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ.. నిత్య నూతన కథనాలతో, ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ప్రజాజ్వాల దిన పత్రిక పని చేయడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ప్రజాజ్వాల దినపత్రిక మరింత అభివృద్ధి చెందలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

**- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారాసదే అధికారం**

శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):

భారాస ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిసి ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శేరిలింగంపల్లిలోని రాజకీయ అంశాలపై కొద్ది సేపు ముచ్చటించినట్లుగా ఆయన వెల్లడించారు. బీసీ ఉద్యమంలో ముందుండి పోరాడాలని,పార్టీ కూడా అదే స్ఫూర్తితో పని చేస్తుందని ఎమ్మెల్సీ కవిత సూచించారన్నారు.తెలంగాణలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందన్న విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా కృషి చేయాలని కోరినట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు.ఏడాది రేవంత్ పాలనలో ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని రేవంత్ చూశారన్నారు. చివరికి కేసీఆర్ మొదలు పెట్టిన పనులను చేస్తున్నారని వెల్లడించారు.శామీర్ పేట్, మేడ్చల్ మార్గాలలో మెట్రోను విస్తరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో కేసీఆర్ చేసిన మంచి పనులు చెడిపినా చెడిపోవని, వాటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో



వచ్చేది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారు

**- మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్...**

కూకట్ పల్లి, జనవరి 02 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ బబ్బుగూడ నాళాను మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ గురువారం పరిశీలించారు. నాళా పూడికతీత తీయక, నాళాలో చెత్తా చెదారం పేరుకుపోయి దోమల సమస్య విపరీతంగా పెరిగిందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన ఆ ప్రాంతంలో పర్యటించారు. నాళా మొత్తం చెత్తా చెదారంతో పేరుకుపోయి ఉండటాన్ని చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పూడికతీత తీసి చుట్టూ ప్రక్కల నివాసం ఉండే ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసామని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. ప్రజా పాలన అంటూ ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా సమస్యలను గాలికి వది లేసిందని దుయ్యబట్టారు. వెంటనే సమస్యను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి, పూడికతీత తీసేలా చర్యలు తీసు కుంటామని స్థానికులకు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ సి. హెచ్ సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి తిరుపతి, బబ్బుగూడ అధ్యక్షులు బోద శ్రీనివాస్, మాజీద్, సుందర్, శ్రావణ్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా హరిప్రసాద్ నియామకం

బాలానగర్, జనవరి 02 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జేడిమర్ల హరిప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ ప్రాంతానికి చెందిన హరిప్రసాద్ కు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు హరిప్రసాద్ వెల్లడించారు. పార్టీలో క్రమశిక్షణతో పాటు క్రియాశీలకంగా పలు కార్యక్రమాలలో పాల్గొని అనేక కార్యక్రమాలను గుర్తించి తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జిల్లా నాయకులు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడితో పాటు తనకు మద్దతిస్తున్న పార్టీ పెద్దలు, సహకరిస్తున్న మిత్రులు సన్నిహితులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉంటానని, నీతి నిజాయితీగా వ్యవహరిస్తానని అన్నారు. సహచర



కార్యకర్తలు, పార్టీ కమిటీల సభ్యులతో కలిసి పార్టీ తలపెట్టిన అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని ప్రకటించారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా అంకిత భావంతో పని చేస్తానని స్పష్టం చేశారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తు ని మర్యాదపూర్వకంగా కలిసిన జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి, జనవరి 02 (ప్రజా జ్యోతి) :

నూతన సంవత్సర శుభ సందర్భంగా కూకట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తు, ఎస్ఐలు రామకృష్ణ, సంజీవ లను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నంపల్లి పురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ని రాష్ట్ర పి ఎస్ సి చైర్మన్ ని వనపర్తి జిల్లా కురుమూర్తి స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. సీఐ ముత్తు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని భగవంతుని మనసు పూర్తిగా కోరుచున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీధర్ రావు, ఆరు ప్రసాద్, శ్రీనివాసరావు, రామరాజు, జి ప్రసాద్, ఎస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వక కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి...

**కూకట్ పల్లి, జనవరి 02 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గురువారం బంజారాహిల్స్ లోని మంత్రుల సముదాయం నందు గల వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను అందజేసి మంత్రి కి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.సంజీవరావు డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకెల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పనీంద్ర కుమార్, కూకట్ పల్లి మాజీ ఉపాధ్యక్షులు రేష్మ, విజయమ్మ, శ్రీధర్ చారి, బాబూరావు, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, రాజు, ప్రకాష్, వెంకటేష్ గౌడ్, పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు, మంత్రి వారిని ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు.



పార్టీని మరింత అభివృద్ధి కోసం ప్రతి నాయకులు కార్యకర్తలు శక్తివంతన లేకుండా కృషి చేయాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మంత్రి తో ప్రత్యేక సమావేశం నియోజకవర్గంలోని పలు సమస్యలను, పలు అభివృద్ధి పనుల గురించి వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని వారన్నారు.

# నూతన సంవత్సరంలో అధికారులు



- రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
-ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు చేయాలి
- నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి
- రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలి

**సంగారెడ్డి, జనవరి 02, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

నూతన సంవత్సరం 2025 లో జిల్లా అధికారులు, ఉద్యోగులు పెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.



గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి కలెక్టర్ వద్ద కు వచ్చిన అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గత సంవత్సరం కంటే అధికారులు మెరుగ్గా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకి అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా స్థాయి వివిధ శాఖ ల అధికారులు, ఆర్డీవోలు, తాసిల్దారులు, టి ఎన్ జి ఓ నాయకులు, తదితరులు ఉన్నారు.

## కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి):**

మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది.దీనిలో భాగంగా గురువారం చందానగర్ డివిజన్ పరిధిలో గల వెంకటాద్రి కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే



ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి, అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కుమారి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు ఉమా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రొడక్షన్ నెంబర్ 1 చిత్రానికి క్లాప్ కొట్టి ప్రారంభించిన ఉమ్మడి జిల్లా డిసిసి బి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం




**సంగారెడ్డి, జనవరి 2, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

హైదరాబాద్ చిత్రపురి కాలనీలోని రా హౌస్ శివాలయంలో, మూవీ జంక్షన్ సమర్పణలోని చింతల సతీష్ రాజ్ దర్శకత్వంలో నిర్వహిస్తున్న ప్రొడక్షన్ నెంబర్1 చిత్రానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ చిత్రానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మెదక్ ఉమ్మడి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం క్లాప్ కొట్టి షూటింగ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం మాట్లాడుతూ తెలంగాణలో చిత్ర పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే మంచి చిత్రాలు తీసి ప్రజల మన్ననలను పొందాలని ఆయన చిత్ర నిర్మాతలకు, దర్శకులకు సూచించారు. ఈ కార్యక్రమంలోని ప్రముఖ నటులు,కమెడియన్ ఖాతాంబరి కిరణ్ ,హీరో యామన్,హీరోయిన్ హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన డైరెక్టర్ పాండు యాదవ్



**చేవెళ్ల జనవరి 02(ప్రజా జ్యోతి):**

గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన కుర్వ పాండు యాదవ్ గురువారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ను చించల్ పేట గ్రామంలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. నూతన డైరెక్టర్ పాండు యాదవ్ కు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎన్నికకు కృషిచేసిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని పాండు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోలీస్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, గణేష్, వెంకటేష్, రాజు, శ్రీనివాస్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ కేంద్రంగా హైదరాబాద్

- సియారా సీఈఓ రిషి రాణా వెల్లడి

**ముషీరాబాద్, జనవరి 02 (ప్రజా జ్యోతి) :**

ఇన్నోవేషన్, ప్రొడక్ట్ డెవలప్మెంట్ కేంద్రంగా సియారా హైదరాబాద్ కార్యాలయం కానుందని సియారా సీఈఓ రిషి రాణా అన్నారు. అమెరికాకు చెందిన కస్టమర్ ఎక్స్పీరియెన్స్(సీఎక్స్) ఎష్యూరెన్స్ రంగంలో అంతర్జాతీయంగా అగ్రస్థానంలో ఉన్న సియారా తన కొత్త గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్(జీఐసీ)ని హైదరాబాద్లో ప్రారంభించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కొత్త కార్యాలయం నగరంలోని నిరుద్యోగ యువతకి 200కి పైగా ఉద్యోగాలను సృష్టిస్తుందని, అదేవిధంగా త్వరలో 500 వరకు పెంచే ప్రణాళికతో ముందుకు సాగుతుందని తెలిపారు. సియారా జీఎం, ఇంజినీరింగ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ యోగేష్ మోరే మాట్లాడుతూ హైదరాబాద్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్లోకి సియారా విస్తరణ దాని అంతర్జాతీయ విస్తరణను బలోపేతం చేయడమే కాకుండా, ప్రపంచ స్థాయి కస్టమర్ ఎక్స్ పీరియన్స్ పరిష్కారాలను అందించడమే లక్ష్యం అన్నారు.

## రాజ్యసభ ఎంపీ మందాడి అనిల్ కుమార్ యాదవ్ గారి నూతన సంవత్సర శుభాకాంక్షలు

– మొయినాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు



మొయినాబాద్ జనవరి 02 (ప్రజా జ్యోతి)

మండల యువజన కాంగ్రెస్ నాయకులు రాజ్యసభ ఎంపీ మందాడి అనిల్ కుమార్ యాదవ్ గారిని మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడం జరిగింది శాలువా బొకేతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిర్దల విఘ్నేశ్వర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, కరుణాకర్ గౌడ్,జగన్,రాజేష్,అభిలాష్,శివ,శశివర్ధన్ రెడ్డి ,వి.నవీన్ చారి,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



కేశంపేట జనవరి 2 ప్రజా జ్యోతి

కేశంపేట మండల కేంద్రంలో రెడ్డి మోని తిరుపతమ్మ పేద కుటుంబీకురాలు ఆమె గురువారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కేశంపేట సీనియర్ రిపోర్టర్ మరియు ఎల్ఐసి అడ్వైజర్ గుండ్రాతి రమణా గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోలేమోని కృష్ణయ్య చాకలి రాములు చాపల కృష్ణయ్య సురమోని శివ గడ్డల కుమార్ తో పాటు ప్రజలు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి

(ప్రజాజ్యోతి జనవరి 02/తలకొండపల్లి)



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేణు రెడ్డి ప్రతి ఒక్కరూ భక్తి భావన్ని కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేణురెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుపల్ పల్లి గ్రామంలో బండలగడ్డ ఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో జరిగిన ఇరుముడి పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గట్టుపల్ పల్లి గ్రామంలో పట్టణమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. గురుస్వామి ఇరుముడు కట్టుకొని సన్నిధానం బయలుదేరారు. ఆయనతో పాటు మరో పదకొండు మంది అయ్యప్ప స్వాములు శబరిమల బయలుదేరి వెళ్లినట్టు స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ స్వామి, నాగరాజు స్వామి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సంబరాలు

– పల్గుట్ట గ్రామంలో రెపరెపలాడిన ఎర్రజెండా

– కార్యకర్తలు సిపిఐ పార్టీ ఘన చరిత్రను ప్రజలకు తెలియజేయాలి

– సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

చేవెళ్ల జనవరి 02(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం చేవెళ్ల మండలం పలుగుట్ట గ్రామంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పలుగుట్ట గ్రామ కార్యదర్శి పెంటయ్య అధ్యక్షతన నూతన సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి పాల్గొని జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ… భారతదేశంలో 100 వసంతాలు పూర్తి చేసుకున్న ఒకే ఒక పార్టీ భారతీయ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది కమ్యూనిస్టులు అమరులు అయ్యారని ఎన్నో ఏండ్లు జైలు జీవితం గడపాలని ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. కార్మికుల కోసం 44 రకాల చట్టాలను పోరాటం చేసి తీసుకువచ్చిన ఘనత ఎర్రజెండా కె దక్కుతుందన్నారు. భూస్వాములను తరిమి కొట్టిన గొప్ప చరిత్ర గల పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. గ్రామాలలో ప్రజా సంఘాల నిర్మాణం జరగాలని ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి సిపిఐ పార్టీ ఘనతను చాటాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వార్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి,



మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్, శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్, బికేయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, బాబురావు మండల ఐఐటియుసి నాయకుడు యాదగిరి, మండల మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, ఆశా వర్కర్లు మీనాక్షి, కళావతి, పద్మ, రఘు సత్తయ్య, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కోదండరెడ్డికి వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు

– మరెన్నో సేవలందించే ఉన్నత పదవుల్ని పొందాలి

– మున్సిపల్ చైర్మన్ మద్రి నిరంజన్ రెడ్డి

– కోదండరెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

యాచారం, జనవరి 02 (ప్రజాజ్యోతి):

రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండ రెడ్డికి అభిమానుల నడుమ జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తినాయి. గురువారం కోదండ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోదండ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మద్రి నిరంజన్ రెడ్డి కోదండ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక మంది రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యల పరిష్కరించేలా కృషి చేయాలని కోదండ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. భూభారతి చట్టం ద్వారా గ్రామాల్లో నెలకొన్న అటవీ, రెవెన్యూ భూ



సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కోదండ రెడ్డి తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు సేవలందించే ఉన్నత పదవులు ఎన్నో అధిరోహించాలని నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దేంది రామ్ రెడ్డి, నాయకులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్ రెడ్డి ఇతరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పెంచడం హర్షనీయం

– రేవంత్ సర్కార్ రైతులకు రైతు భరోసా నిధులు ఇవ్వాలని

అనంత్ రెడ్డి డిమాండ్

చేవెళ్ల జనవరి 02(ప్రజా జ్యోతి):

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 6000 నుంచి 10000 కు పెంచడం పట్ల చేవెళ్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. చేవెళ్ల రైతుల తరపున మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ… సాధ్యం కానీ హామీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు పూర్తి స్థాయిగా రైతులకు రైతు భరోసా ఇవ్వడంలేదని మండిపడ్డారు. కానీ దేశంలో ప్రధానమంత్రి మోడీ రైతులకు 6000 నుంచి 10000 వరకు పెంచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భారతీయ జనతా పార్టీకి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉందని రైతుల మేలు గురించి ఎప్పుడూ ఆలోచిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రైతులకు ఇస్తానన్న 15 వేల రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళితే 6 గ్యారంటీలు ఏమయ్యా అని ప్రశ్నిస్తున్నారని ప్రజలు కాంగ్రెస్ను వ్యతిరేకిస్తున్నారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా ఏంటో చూపిస్తామన్నారు.



# పర్యాటక రంగంలో తనదైన ముద్ర వేసుకున్న ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్..

- తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎన్నో సేవలందిస్తున్నాం...
- కస్టమర్లకు సరసమైన ధరలలో 100కు పైగా దేశీయ, విదేశీయ టూర్లపై బంపర్ ఆఫర్ ను ప్రకటిస్తున్నాం...
- ఆర్.వి టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత ఆర్ వి రమణ...

**కూకట్ పల్లి, జనవరి 02 (ప్రజా జ్యోతి) :**

పర్యాటక రంగంలో తనదైన ముద్ర వేసుకున్న ఆర్.వి టూర్స్ అండ్ ట్రావెల్స్ 25 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎన్నో సేవలను అందిస్తుందని సంస్థ అధినేత ఆర్ వి రమణ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 16వ తేదీ 2024 నుండి జనవరి 31వ తేదీ 2025 వరకు హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి కరీంనగర్, పొద్దుటూరు లో దాదాపు 45 రోజులపాటు ట్రావెల్ ఎక్స్పోను నిర్వహించామని అన్నారు. కస్టమర్లకు అతి తక్కువ ధరల్లో దాదాపు 100కు పైగా దేశీయ, విదేశీయ టూర్ల పైన బంపర్ ఆఫర్లను ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్స్పోలో ముందుగా టూర్ బుక్ చేసుకున్న వారికి లక్కీ డ్రా ద్వారా 10 మంది విజేతలను ఎంపిక చేసి వారికి ఉచిత టూర్లను అందజేస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు. కస్టమర్ల కోసం సరికొత్తగా దేశీయ టూర్ ప్యాకేజీ లపై 10 శాతం, అంతర్జాతీయ టూర్ ప్యాకేజీలపై 5 శాతం డిస్కౌంట్ లను కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 2025 లో వచ్చే మహా కుంభమేళకు అదే విధంగా సరస్వతి పుష్కరాలను యాత్రికులు




సౌకర్యవంతంగా చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేసి టూర్ ప్యాకేజీలను సిద్ధం చేశామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎక్స్పోలో స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్ లో భాగంగా కాశీ- అయోధ్య సంబంధించి మూడు రాత్రులు నాలుగు రోజులు యాత్రను 19,999 అందిస్తున్నామని, అంతర్జాతీయ టూర్ కు సంబంధించి బ్యాంకాక్ -పట్టాయా నాలుగు రాత్రులు ఐదు రోజులు 33,999 రూపాయలకే వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని తెలిపారు.

# ఇస్తేమా కు సర్వం సిద్ధం

- శంకర్ పల్లిలో 3 లక్షల మందికి 166 ఎకరాల్లో జమాత్ ఏర్పాటు.
- ఏర్పాట్ల పరిశీలించిన రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వరరావు

**చేవెళ్ల జనవరి 02(ప్రజా జ్యోతి):**

జనవరి 3,4,5 తేదీలలో చెవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల కోసం ఇస్తేమా కోసం సర్వం సిద్ధం చేసింది. 3,నుంచి 4 లక్షల మందికి సరిపడ ఇస్తేమా (తబ్లిక్ జమాత్) ఏర్పాట్ల కు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఇస్తేమా ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు విడుదల చేసింది. ఇస్తేమా కోసం రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది ముస్లింలు హాజరుకానున్నారు. ఇందుకుగాను వివిధ శాఖాధికారులు సమన్వయంతో కలిసి పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు ఏఓ మహమ్మద్ షఫీ ఉద్దీన్ తో కలిసి గురువారం ఏర్పాట్లను పరిశీలించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఇస్తేమా 166 ఎకరాలలో ఏర్పాటు చేశామని ఇందులో విశాలమైన స్టేజి, రెండు హాస్పిటల్స్, ఐదు క్లినిక్ లు, రెండు



108 అంబులెన్సులు ఏర్పాటు చేశామని చెప్పారు. లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు నీటి సంపులు, 8వందల బస్సులు, 3వేల కార్లు, 20వేల బైకులకు సరిపడా పార్కింగ్, ఏర్పాటు చేశామన్నారు. వచ్చిన వారికీ భోజనం వండేందుకు 25 వంటశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. 4 వేల వాటర్ ట్యాప్ లు 3వేల టాయిలెట్స్ 480 యూరినల్స్,120 స్నానపు గదులు ఏర్పాటు చేశామని తెలిపారు. బందో బస్తు విధులు నిర్వర్తించే 500మంది పోలీసులకు బద్దం సురేందర్ రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉండేందుకు తగిన ఏర్పాట్లు కూడా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖధికారులు శంకర్పల్లి వైద్యాధికారి డాక్టర్ రేవతి ముస్లిం మత పెద్దలు, పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడీకి రైతులతో కలిసి పాలభిషేకం చేసిన బిజెపి నాయకులు

**(ప్రజాజ్యోతి జనవరి02/తలకొండపల్లి)**

ప్రధాన మంత్రి మోదీ కి రైతులతో కలిసి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండల కేంద్రంలో మోదీ కిసాన్ సమ్మాన్ నిధి రైతులకు 6000రూ,నుండి 10,000రూ, పెంచినందుకు కృతజ్ఞతలుగా రైతులతో కలిసి బస్టాండ్ ఆవరణలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గెలవయ్య అధ్వర్యంలో అధిక సంఖ్యలో రైతులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి పాల్గొనారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పీఎం కిసాన్ నిధి 6000 .నుంచి 10000 పెంచి రైతుల పక్షపాతి గా మరో సారి నిలిచినందుకు నందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శానమోని



పాండు,రాష్ట్ర యువ మోర్చా కోశాధికారి నీలకంఠ పాండు,ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి బక్కి కుమార్,మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యురాలు శాంతకుమారి. స్థానిక ఎంపిటిసి రాజు. సీనియర్ నాయకులు బండి యాదయ్య. మరియు రైతులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

- దర్గాకు వచ్చిన "నల్గొండ గద్దర్ నర్సన్న"



**కొత్తూర్, జనవరి 02(ప్రజాజ్యోతి):**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కొత్తూరు మండలంలోని నూరే దక్కన్ హాజరత్ జహంగీర్ ఫిర్ దర్గాలో న్యాజ్ చేసిన అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు.. అదేవిధంగా దర్గాను నల్గొండ గద్దర్ ప్రముఖ గాయకుడు నరసన్న సందర్శించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు హరినాథ్ రెడ్డి, ప్రేమ్ నాయక్ తదితరులు ఆయనను సన్మానించారు.

# ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు..



**కూకట్ పల్లి, జనవరి 02 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గ కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో 2025 నూతన సంవత్సర సందర్భంగా కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను జన సైనికులు, వీర మహిళలు కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 2025 వ సంవత్సరంలో కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థించాలని తెలిపారు.

# కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు శేఖర్

**చేవెళ్ల జనవరి 02(ప్రజా జ్యోతి):**



ఆంగ్ల నూతన సంవత్సర సందర్భం గా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తెలంగాణలో భవన్ లో చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గొంగుపల్లి శేఖర్, కావలి శంకర్, కుమ్మరి సాయికుమార్,మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ. .బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుదని, రాష్ట్రంలోఎప్పుడు ఎన్నికలు జరిగిన బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రశ్నించాలని సూచించారు.

## మ్యాన్ హెూల్ కవర్ మూసి వేయండి..

**మల్లంపేట్,జనవరి 2 (ప్రజా జ్యోతి):**



మల్లంపేట్ బస్ స్టాండ్ దగ్గర లో ఉన్న చౌరస్తా లో మ్యాన్ హెూల్ కవర్ లేనందున ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రతి రోజూ చాలా వెహికల్స్ వెళుతూ ఉంటాయి. ముఖ్యంగా ట్రాఫిక్ అధికంగా ఉండడం వల్ల రోడ్డు జామ్ కాకుండా ఉండడానికి డ్యూటీ ఉన్న ట్రాఫిక్ పోలీసు కు కూడా చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. అంత ే కాకుండా ఎన్నో సార్లు టూ వీలర్స్ వెహికల్స్ కూడా పడిపోవడం జరిగి ప్రమాదం కూడా జరిగింది.రోడ్డు కూడా బాగాలేదు కాబట్టి రోడ్డు బాగుచేయించాలని,తక్షణమే మ్యాన్హోల్ బాగు చేయించి, దాని పైన కవర్ మూసి వేయగలరని,ప్రమాదాలు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను వాహన దారులు,ప్రజలు కోరుతున్నారు.

## గుండెపోటుతో రెవెన్యూ ఉద్యోగి మృతి. సంఘం సభ్యుల పరామర్శ



**కల్హేర్.2. జనవరి ప్రజా జ్యోతి.**

కల్హేర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న అరవింద్ కుమార్ గుండెపోటుతో రాత్రి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. రాత్రి అకస్మికంగా గుండెపోటుకు గురై మరణించినట్లు పేర్కొన్నారు. అరవింద్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కల్హేర్ మండల రెవెన్యూ అధికారులు తెలిపారు. మృతి పట్ల రెవెన్యూ ఉద్యోగుల సంఘం సంతాపం ప్రకటించింది. అలాగే సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన జూనియర్ సహాయకులు ఎం.అరవింద్ కుమార్... ఆకస్మితంగా చనిపోవడం జరిగింది... వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు టీ.జీ.టి.. మరియు. టీ. జి.ర్. ఏ. ఎస్.సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సంఘం సభ్యులు తెలిపారు

## ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ మీటింగ్




**చేవెళ్ల జనవరి 02(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల పట్టణంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఈఓ పురం దాస్ ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ మీటింగ్ కండక్ట్ చేశారు. అనంతరం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రతి నెల మాదిరిగా నిర్వహించే కాంప్లెక్స్ మీటింగ్ లో భాగంగా మండలంలోని 50 శాతం ఉపాధ్యాయులకు ఎస్ ఎల్ ఎం, ఎండిఎం, అక్షయ పాత్ర గురించి వివరించామన్నారు. పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున దాదాపు 60 మంది హాజరయ్యారన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి బండి రమేష్ పాదయాత్ర...

**కూకట్ పల్లి, జనవరి 02 (ప్రజా జ్యోతి) :**




స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. మూసాపేట్ చౌరస్తా నుంచి హౌసింగ్ బోర్డ్ రోడ్డు, జేఎన్టీయూ రోడ్ లో ట్రాఫిక్ సమస్య, రోడ్ల ఆక్రమణల కారణంగా ఉదయం సాయంత్రం వేళ ట్రాఫిక్ జామ్, దోమల బెడద పై స్థానికులు పెద్ద ఎత్తున బండి రమేష్ కి ఫిర్యాదు చేశారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు 18 వేల వేతనం ఇవ్వాలి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల జనవరి 02(ప్రజా జ్యోతి):**



ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లకు 18 వేల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్నటువంటి డ్రైవర్లకు కనీస వేతనం జీవో నెంబర్ 25 ప్రకారం 18019 రూపాయలు ఇవ్వాలని ఉన్న అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు వారి శ్రమను దోచుకుంటూ జీవో నెంబర్ కు విరుద్ధంగా అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని అన్నారు. అలాగే ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కూడా అనేక విద్యాసంస్థలలో లేదని అన్నారు. కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి అజీమ్, కోశాధికారి శ్రీశైలం, ఉపాధ్యక్షులు వెంకటయ్య, అర్జున్, సురేష్, సహాయ కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, బాలస్వామి యూనియన్ మండల నాయకులు కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్‌ను కలిసిన యువ సంఘం ప్రతినిధులు

**ఘట్కేసర్, జనవరి 02 (ప్రజా జ్యోతి) :**



హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటి), తెలంగాణాలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(మానూ) హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న యువ సంగం ఫేజ్ 5 ప్రతినిధులు గురువారం రాజ్‌భవన్‌ను సందర్శించి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. ఎక్ భారత్ శ్రేష్ఠ భారత్(ఈబీఎస్బీ) పథకంలో భాగంగా ఈ పర్యటన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించింది. భారతదేశ విభిన్న ప్రాంతాల మధ్య ఐక్యతను, పరస్పర అవగాహనను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యువ సంగం కార్యక్రమం దేశ వ్యాప్తంగా విద్యార్థులు, యువ నిపుణులకు పర్యాతన్ (పర్యాటకం), పరంపం (సంప్రదాయాలు), ప్రగతి(అభివృద్ధి), పరస్పర సంపర్క్ (ప్రజలు-ప్రజల మధ్య అనుసంధానం), ప్రోద్యోగికి (టెక్నాలజీ) ఈ ఐదు విస్తృత రంగాలలో అవగాహనకు వీలు కలిపిస్తుందని నోడల్ ఆఫీసర్ డాక్టర్ పరమ సింగ్ అన్నారు.ఈ సందర్భంగా యువత సాధికారత ప్రాంతాలలో సామరస్యాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను గవర్నర్ నొక్కి చెప్పారు. ఆ తర్వాత జరిగిన సెషన్‌లో నాయకత్వం, ఆవిష్కరణ, పరస్పర గౌరవం గురించి గవర్నర్ చర్చించారు. ఎన్ఐటి హమీర్‌పూర్ నుండి వచ్చిన ప్రతినిధులు హిమాచల్ ప్రదేశ్ వారసత్వం, సంస్కృతి గురించి వివరించారు. తెలంగాణ నుండి వారి సహచరులు తమ రాష్ట్రానికి చెందిన శక్తివంతమైన సంప్రదాయాలను ప్రదర్శించారు.

## మనకు ముక్తిని శక్తిని ప్రసాదించేదే రామనామం

**రాయపోల్ జనవరి 2 ప్రజా జ్యోతి**






రామ నామమే శాశ్వతమని నమ్మిన హరేరామ హరేకృష్ణ భజన బృందం నేటికి 21వ వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద సీతారాములకు సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండనక, వాననక, చలిని కూడా లెక్క చేయకుండా ప్రతిరోజు రామాలయంకు ఉదయం 4గంటలవరకు చేరుకొని హరేరామ నామ సంకీర్తనను ప్రారంభించి సూర్యోదయం లోపే 6గంటలకు హారతి ఇచ్చేవాన్ని అని తెలిపారు. మనకు చివరి వరకు తోడు వచ్చేది, వెంట ఉండి నడిపించేది రామ నామమే అన్నారు. అందుకే ప్రతి రోజు రామనామాన్ని లిఖించి తరించాలన్నారు. ప్రస్తుతం అద్దాల మందిరం వద్ద నామ సంకీర్తన కొనసాగిస్తున్నామన్నారు.

# జిల్లా ఎస్పీ అదనపు కలెక్టర్ అదనపు ఎస్పీలను కలిసిన టీఎన్జీవోలు



**మెదక్ (ప్రజాజ్యోతి ):**

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మరియు జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జిల్లా ఎస్పీ ఉదయ భాస్కర్ రెడ్డి అదనపు కలెక్టర్ మెంచు నగేష్ అదనపు ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య లను టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో బాధ్యతలు నిర్వర్తిస్తూ శాంతి భద్రతల నిర్వహణలో, ప్రజా సంక్షేమ పథకాలు అమలు పరచడంలో ప్రభుత్వ యంత్రాంగానికి తోడ్పాటు అందించి మెదక్ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ అదనపు కలెక్టర్లు సూచించారు. టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఎండి ఫజలుద్దీన్, కోటి రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు పోతురాజు శంకర్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, మెదక్ నర్సాపూర్ యూనిట్ల అధ్యక్షులు ఆరేళ్ల రామా గౌడ్, కే శేషాచారి, టీఎన్జీవోలు శేఖర్, ప్రణయ్, మహేందర్, సత్యనారాయణ, సంగమేశ్వర్ లు ఉన్నారు. జిల్లా అధ్యక్షులను కలిసిన ఉద్యోగులు ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు దొంత నరేందర్, మినికి రాజ్ కుమారులను మర్యాదపూర్వకముగా కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సహకార శాఖ, వసతి గృహ సంక్షేమ శాఖ ల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఆరేళ్ల రామా గౌడ్, కే శేషాచారి, సంగమేశ్వర్, శేఖర్, వారి వెంట ప్రణయ్, మహేందర్, పురుషోత్తం, తదితర ఉద్యోగులు ఉన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు



**హుస్నాబాద్, జనవరి 02 (ప్రజా జ్యోతి):**

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం హుండీ లెక్కించగా మొత్తం 300286 రూపాయల ఆదాయం వచ్చింది. మిశ్రమ బంగారం రాళ్లతో కలిపి 72 గ్రాములు, మిశ్రమ వెండి రాళ్లతో కలిపి 8 కిలోల 800 గ్రాములు వచ్చిందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హుస్నాబాద్ బ్రాంచ్ యందు దేవాలయం అకౌంట్ నందు జమ చేయడం జరిగిందని, పొట్లపల్లి గ్రామ శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కించగా 799921 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ సిద్దిపేట జిల్లా పర్యవేక్షణాధికారి విజయలక్ష్మి, ఎల్లమ్మ ఆలయ పూజారి పరమేశ్వర్, స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు నరసింహమూర్తి, వాసుదేవ్, సతీష్, హుస్నాబాద్ పట్టణ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ మాజీ చైర్మన్లు పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, పూదరి వరప్రసాద్, పెరుమాళ్ళ నర్సా గౌడ్, గోమాత సేవా పరిషత్ అలివేలుమంగ భజన బృందం, గోదాదేవి భజన బృందం, చౌటపల్లి సరస్వతి మహిళా మండలి, కొత్తకొండ దేవాలయ అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్ష పదవికి అభిప్రాయ సేకరణ





**– సెగ్మెంట్ ఇంచార్జి వాల్దాస్ మల్లేష్ గౌడ్**

**కొల్చారం (ప్రజాజ్యోతి)**

భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవి ముగిసి నందున నూతన అధ్యక్షులను ఎన్నుకునేందుకు మండల అభిప్రాయ సేకరణ చేపట్టామని నర్సాపూర్ నియోజకవర్గ కొల్చారం మండలం బిజెపి ఇన్చార్జ్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు.గురువారం మండల అధ్యక్షుడు దయాకర్ గౌడ్ అధ్యక్షతన మండల నాయకుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం పోతంశెట్టిపల్లి హన్మమ్మ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి విచ్చేయగా బీజేవైఎం మండల అధ్యక్షుడు హరీష్ , మండల ప్రధాన కార్యదర్శి నాని, మండల ముఖ్య నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు క్రియాశీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల అధ్యక్షుని రెసులో హరీష్ భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుని ఎంపిక చేయడానికి సెగ్మెంట్ నాయకులు అభిప్రాయ సేకరణ చేస్తున్న నేపథ్యంలో మండల బిజెవైయం మండల అధ్యక్షుడు పంతులు హరీష్ మండల పార్టీ నూతన అధ్యక్ష పదవిని ఆశిస్తూ రెసులో ముందు వరుసలో ఉన్నట్టు సమాచారం. కాగా పంతులు హరీష్ యువకుడు కాబట్టి మండలంలోని యువతను ఆకట్టుకొని పార్టీ అభివృద్ధి కోసం ఏళ్ల వేళలా కృషి చేస్తాడని పార్టీ అధిష్టానం ఆలోచిస్తున్నట్టు పార్టీ నాయకుల ద్వారా విశ్వసనియ సమాచారం.

# సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– తెలిపిన రాష్ట్ర ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్**



**యాచారం, జనవరి 02 (ప్రజాజ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ఒకేషనల్ టీచర్ల అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సభ్యులు ఒకేషనల్ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి.. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఒకేషనల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఇంజం శివ, ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మెండు రాజ వర్ధన్ రెడ్డి, ఇస్మాయిల్, కృష్ణ, మాధవ్ ఇతరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# మల్గి ఆలయ మల్లన్న గట్టుకు బోర్ వెహించిన కోలన్ నరసింహ రెడ్డి

**– ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మారుతీ**



**జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)**

నియోజకవర్గ న్యాల్కల్ మండలంలో గల మల్గి గ్రామ సమీపన సొంత ఖర్చుతో మల్గి మల్లన్న గట్టుకు బోర్ వేయించుతున్న కోలన్ నరసింహ రెడ్డి కి మల్గి మల్లన్న ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోలన్ నరసింహ రెడ్డి మల్గి మల్లన్న ఆలయ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మారుతి మాజీ ఎంపీటీసీ శివనంద శ్రీపతి మాజీ సర్పంచ్ భూమారెడ్డి మాజీ ఉప సర్పంచ్ రాజు మాజీ వార్డ్ సభ్యులు సిద్ధారెడ్డి విట్టల్ ఆలయ కమిటీ వైద్యనాథ్ ప్రతాపరెడ్డి మాణిక్ నగేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేరు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సంతోష్ ను సన్మానించిన

**రాయపోల్/ దౌల్తాబాద్, జనవరి 2 ప్రజా జ్యోతి:**

దుబ్బాక నియోజకవర్గ మేరు సంఘం అధ్యక్షుడు దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన సంతోష్ ను బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ గురువారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు సంఘం అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న యువ నాయకుడు సంతోష్ ఎన్నిక కావడం పట్ల ఆయనను అభినందించారు. సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తూ రానున్న రోజుల్లో జిల్లా, రాష్ట్రస్థాయి వరకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. చిన్న వయసులోని నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్న సంతోష్ మేరు సంఘం బలోపేతానికి గ్రామస్థాయిలో పర్యటించి జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంచమి స్వామి, జర్నలిస్టులు నగేష్, రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**రాయపోల్ జనవరి 2 ప్రజా జ్యోతి**

సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దుబ్బాక శాసనసభ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సంవత్సరం లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఎంపిటిసిల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు బండారు దేవేందర్, గజ్వేల్ సోషల్ మీడియా ప్రతినిధి నీరుడు తిరుపతి, డైరెక్టర్ చందు, సంబగ అరుణ్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం





**నంగునూరు (ప్రజా జ్యోతి)**

అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం అని మృతుడి కుటుంబ సభ్యులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు మనోధైర్యం కల్పించారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అప్పలాయ చెరువు గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త గట్టు రవీందర్ ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం మాట్లాడుతూ రవీందర్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారని ఆయన సేవలను కొనియాడారు. కష్టపడే కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరాని లోటు అన్నారు. వారి పిల్లల చదువులకు సహాయంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, బండి సతీష్, సీనియర్ నాయకులు వల్లపు రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జీడిపల్లి రజనీకాంత్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తిరుపతి రెడ్డి, బురుగు శ్రీనివాస్ గౌడ్, కోలా సతీష్ గౌడ్, భాస్కర్ గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పర్యటించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి.

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 02:**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తన అనుచరులతో కలిసి వివిధ మండలాలలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. మొదటగా శివ్వంపేట వచ్చిన ఆవుల రాజిరెడ్డి,శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా గృహంలో కాసేపు గడిపారు.మండలంలో పార్టీ పరిస్థితి స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు,నవీన్ గుప్తా స్వగృహం పక్కనే నిర్మిస్తున్న పార్టీ క్యాంపు కార్యాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నవీన్ గుప్తాను అభినందించారు. అనంతరం మండల పరిధిలోని భీమ్లా తాండ శివారులో సిద్దిపేట గురువు ఆధ్వర్యంలో జరిగిన ఉర్సు,జెండా,పాత్యాల, కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా కౌడిపల్లి మండల పరిధిలోని తునికి నల్ల పోచమ్మ దేవాలయం వద్ద జరిగిన పార్టీ యువ నాయకుడు గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎల్కటి వినోద్ కుమార్ అత్తమామల షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామి రెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతారావు, మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్,నాయకులు వారాల గణేష్,ఈసారపు రాజుగౌడ్,సుక్క శ్రీనివాస్,భవనగారి శ్రీనివాస్,షేక్ అలీ,కేతావత్ దీప్లా నాయక్,కేతావత్ దుర్గ,తదితరులు ఉన్నారు.

## ఐటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ నూతన సిఈఓ జతీందర్ పాల్ సింగ్

**ఘట్కేసర్, జనవరి 02 (ప్రజా జ్యోతి) :**

ఐటీఐ అసెట్ మేనేజ్‌మెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా జతీందర్ పాల్ సింగ్ నియమితులయ్యారని కంపెనీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. తాత్కాలిక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పనిచేసిన హితేష్ ఠక్కర్ స్థానంలో నియమితులయిన సింగ్ కు మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమలో 25 ఏళ్ల అనుభవం ఉందని, అతను సెప్టెంబర్ 2015 నుండి డిసెంబర్ 2024 వరకు చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా మహీంద్రా మ్యానులైఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్‌తో అనుబంధం కలిగి ఉన్నాడని, మహీంద్రా మాన్యులైఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్‌కు ముందు, అతను మోర్గాన్ స్టాన్లీ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్, హెచ్.ఎస్.బి.సి అసెట్ మేనేజ్‌మెంట్ ఇండియాతో అనుబంధం కలిగి ఉన్నాడని తెలిపింది.



ఐటీఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఏప్రిల్ 2019లో కార్యకలాపాలను ప్రారంభించి, 18 ప్రధాన మ్యూచువల్ ఫండ్ ఉత్పత్తులను కలిగి ఉంది. డిసెంబర్ 3, 2024 నాటికి మొత్తం రూ. 10,109.47 కోట్ల ఎయూఎంలో రూ. 9,312.52 కోట్లు ఈక్విటీ పథకాలు కాగా, రూ. 430.16 కోట్లు హైబ్రిడ్ పథకాలు, రూ. 366.79 కోట్లు డెట్ పథకాల్లో ఉన్నాయి.

## డోకూరు ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేచల్లా వంశీచందురెడ్డి

**(ప్రజాజ్యోతి జనవరి02/తలకొండపల్లి)**



దలకొండపల్లి మండల పరిధి పడకల్ గ్రామవాసులు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి సోదరుడు కీర్తిశేషులు నరేందర్ రెడ్డి అకాల మరణం చెందడం జరిగింది విషయం తెలుసుకొని ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కల్వకుర్తి మాజీ శాసనసభ సభ్యులు చల్లావంశీ చంద్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటా నరసింహా ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు మండల మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ మాజీ సర్పంచ్ శ్రీశైలం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు రమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు రవి కిరణ్ రెడ్డి జూలపల్లి శ్రీను శేఖర్ పవన్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్





**మెదక్ (ప్రజాజ్యోతి )**

నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకొని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్ మహేందర్,డిఎస్.పి ప్రసన్న కుమార్ లను గురువారం నాడు జిల్లా రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కానుగు రాజశేఖర్ కార్యవర్గం తో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అయన వెంట జిల్లా వైస్ ప్రెసిడెంట్ శంకర్, జిల్లా కోశాధికారి రాజు, జిల్లా సెక్రెటరీ విద్యాసాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోచయ్య, కిషన్ నాయక్, సత్యనారాయణ , లు ఉన్నారు.

# ఇస్తేమా ప్రోగ్రాం వాహనాల దారి మళ్లింపు వాహనదారులు సహకరించాలి

**- చేవెళ్ళ ట్రాఫిక్ సిఐ వెంకటేశం.**



**చేవెళ్ల జనవరి 02(ప్రజా జ్యోతి):**

శంకర్పల్లి పట్టణంలోని అతిథి గ్రౌండ్లో జనవరి తేదీ 3,4,5 వరకు ఇస్తేమా జరుగనున్న నేపథ్యంలో వాహనాల దారి మళ్లిస్తున్నామని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం తెలిపారు. శంకరపల్లి పట్టణం మీదుగా వెళ్లే హెవీ లోడ్ వెహికల్స్ పట్టణంలోకి రాకుండా ఈ విధంగా దారి మళ్ళిస్తున్నామని తెలిపారు. తాండూరు, వికారాబాద్ నుండి సంగారెడ్డి పటాన్చెరు వెళ్లే భారీ వాహనాలు మోమిన్ పేట్ సదాశివపేట నుండి సంగారెడ్డి - పటాన్చెరు వెళ్లాలి. తాండూరు, వికారాబాద్ నుండి సంగారెడ్డి, బిడిఎల్, పటాన్‌చెరువుకు వచ్చే భారీ వాహనాలు ముత్తంగి టోల్ గేట్ వద్ద ఓఅర్అర్ ఎగ్జిట్-3 ద్వారా చేవెళ్ల- టీఎస్ పిఏ - ఓఅర్అర్ వెళ్లాలి. బీడీల్ ,పటాన్‌చెరువు, సంగారెడ్డి నుండి వచ్చే భారీ వాహనాలను కంది వద్ద సదాశివపేట - మోమిన్‌పేట్- పెద్దేముల్- వికారాబాద్-తాండూరు మీదుగా మళ్లిస్తారు. పరిగి, షాద్‌నగర్ నుంచి సంగారెడ్డి, ఓడీఎఫ్, పటాన్‌చెరు వెళ్లే భారీ వాహనం శంషాబాద్ ఓఆర్ఆర్ -నార్సింగి- ఓఆర్ఆర్ ఎగ్జిట్-3 మీదుగా ముత్తంగి టోల్‌గేట్ పటాన్‌చెరువు- ముంబై హైవే వద్ద వెళ్లాలి. సంగారెడ్డి, పటాన్‌చర్, బీడీఎల్ నుంచి షాద్‌నగర్, పరిగి వైపు వచ్చే భారీ వాహనాలు ఓఆర్ఆర్ ఎగ్జిట్-3 మీదుగా ముత్తంగి టోల్‌గేట్-శంషాబాద్ ఎగ్జిట్-16- బెంగుళూరు హైవే-షాద్‌నగర్ మీదుగా వెళ్లాలి. నార్సింగి నుండి శంకర్‌పల్లికి వచ్చే భారీ వాహనాలను టీఎస్ పిఏ నార్సింగి - మొయినాబాద్ - చేవెళ్ల - వికారాబాద్ మీదుగా మళ్లిస్తారు. ఇట్టి కార్యక్రమంలో చేవెళ్ళ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ వెంకటేశం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సంఘం సభ్యులు

**శేరిలింగంపల్లి జనవరి 2(ప్రజా జ్యోతి)**



శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీని గురువారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆయన నివాసంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలెండర్, డైరీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలతో తుల తూగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు బుల్లెట్ రవి, సీనియర్ పాత్రికేయులు దాసరి రాహుల్ ప్రదీప్, తెల్ల హరికుమార్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి మరింత కృషి చేయాలి

**- బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి**
**- నజ్దిక్ సింగారం బిజెపి బూత్ అధ్యక్షులు ఎన్నిక**
**- అధ్యక్షులుగా శివప్రసాద్ రెడ్డి, మాధవ చారి ఎన్నిక**



**యాచారం, జనవరి 02 (ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతమయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలో నజ్దిక్ సింగారంలో గురువారం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. 34 వ బూత్ అధ్యక్షుడుగా శివప్రసాద్ రెడ్డి , 35 వ బూత్ అధ్యక్షుడుగా నారోజు మాధవ చారీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పనిచేయాలని వారు సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో సర్పంచ్, వార్డు మెంబర్లు కైవసం చేసుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులూ విజయ్ కుమార్, శ్రీనివాస్, ప్రకాష్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు వస్తున్నారు జాగ్రత్త గుర్తు తెలియని వ్యక్తి మహిళా మెడలో మంగళ సూత్రం చోరీ

**మొయినాబాద్ జనవరి 2 (ప్రజా జ్యోతి)**

మహిళా మెడలో మంగళసూత్రం చోరీ సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిరుకూరు గ్రామంలో జరిగింది. ఇందుకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు మండలంలోని చిలుకూరు గ్రామానికి చెందిన గున్నాల సబిత వయసు 35 సంవత్సరాలు ఉదయం 3 గంటల సమయంలో తన నివాసంలో ఆమె మరియు వారి తోటి కోడలు జయమ్మ నిద్రిస్తున్న సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆంటీ అని పిలిచి. వెంటనే సబిత నిద్రలో నుంచి లేచి చూసేసరికి ఆ గుర్తు తెలియని వ్యక్తి. ఆమె దగ్గరకు వెళ్లి ఆమె మేడలో ఉన్న మంగళసూత్రంని సగం తెంచుకొని పారిపోయాడు. పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిరుపేదలకు అండగా-సీఎంఆర్ఎఫ్

**- నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 02**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అండగా ఆపద సమయంలో ఆదుకుంటుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు, గురువారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన గైనిబైటి బాపు గౌడ్ కు 60,000 వేలు రూపాయల చెక్కు మంజూరు కాగా లబ్ధిదారునికి అందజేశారు,ఈ కార్యక్రమంలో శివ్వంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం రావు,పులిమామిడి నవీన్ గుప్త, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి,వారాల గణేష్, ఈసారపు రాజు గౌడ్, షేక్ అలీ, వడ్ల శ్రీనివాస్, చాకలి రవీందర్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం

**- చిన్న గొట్టిముక్కుల శివారులో ఆటో బోల్తా,**




**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 02:**

ఆటో బోల్తా తప్పిన పెను ప్రమాదం,శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల సమీపంలో ఆటో బోల్తా పడి సుమారు 20 మంది మహిళలకు రక్త గాయాలయ్యాయి,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మాపూర్ గ్రామ శివారులో గల కస్టోడియన్ భూములను చదును చేయడానికి వెళుతున్నారని,అక్కడికి పోలీసు వచ్చి పలువురిని అరెస్టు చేసి గుమ్మడిదల స్టేషన్ తీసుకెళ్లారని తెలిసి,స్టేషన్ వద్ద ధర్నా చేయడానికి వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిందని పోలీసులు తెలిపారు,క్షేత్రగాతులోని నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించమని తెలిపారు.

# సీతారాం పూర్ గ్రామ 206 అధ్యక్షునిగా శ్రీను

**షాబాద్ జనవరి 2(ప్రజా జ్యోతి)**



మండల కేంద్రం లోని సీతారాం పూర్ గ్రామంలో 206 అధ్యక్షులుగా శ్రీను ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గురు స్వామి, మల్లా రెడ్డి పాల్గొన్నారు.

## కత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– తెలిపిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్**



**కుత్బుల్లాపూర్ జనవరి 2(ప్రజా జ్యోతి)**

ఎమ్మెల్యే కేపీ వివేకానంద కొంపల్లి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల పూల మొక్కను బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, నాయకులు శ్రీకర్ గుప్త, వైయస్ , యువకులు రామ్ చరణ్ తదితరులు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతి.

**శంకర్ పల్లి జనవరి 2 (ప్రజా జ్యోతి )**



సంఘ సేవకురాలు, భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని సామాజిక కార్యకర్త ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జన్మదినమైన జనవరి మూడును మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటిస్తూ ఈరోజు ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేయడం సావిత్రిబాయికి అర్పించే నిజమైన నివాళులని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. సమాజంలోని అన్ని వర్గాల బాలిక,మరియు మహిళల విద్య కొరకు సావిత్రిబాయి అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు.వారి త్యాగ ఫలితంగానే నేడు మహిళలు అన్ని రంగాలలో రాణించగలిగి సమసమాజ అభివృద్ధిలో భాగమైనరని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు.

## రవి కుటుంబాన్ని పరామర్శించిన పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు..

**కూకట్ పల్లి, డిసెంబర్ 02 (ప్రజా జ్యోతి) :**



ఇటీవల గుండెపోటుతో మరణించిన నంగునూరు మండలం అప్పలచెరువు గ్రామానికి చెందిన బిజెపి ఓబీసీ మండల శాఖ అధ్యక్షుడు గట్టు రవి కుటుంబాన్ని గురువారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి మరణంతో పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందని అతని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని తెలిపారు. పిల్లల చదువు కోసం తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసేవాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు వెంకటరామి రెడ్డి, రజనీకర్ రెడ్డి పరకాల తిరుపతిరెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ ,పప్పు సురేందర్, ఎస్ వి సింహ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడక పనులు, యూటర్న్ ల మూసివేతతో ట్రాఫిక్ సమస్య

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 02( ప్రజా జ్యోతి)**

విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ లో యూటర్న్ వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు వివరించారు. హయత్ నగర్ రాఘవేంద్ర హోటల్ ప్రాంతంలో, వర్డ్ అండ్ డిడ్ స్కూల్ సమీపంలో వారిరువురు ట్రాఫిక్ సమస్యను పరిశీలించారు. విజయవాడ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన కొనసాగుతుండడం, యూటర్న్ లను మూసి వేయడంతో వాహనదారులు బాటసారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జాతీయ రోడ్డు విస్తరణ అధికారులకు తెలియజేసి ట్రాఫిక్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజక వర్గం బిజెపి పార్టీ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, శివశక్తి నగర్ కాలనీ అధ్యక్షుడు ఎర్ర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు జీవో 25 ప్రకారం 18 వేల వేతనం ఇవ్వాలి

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**మొయినాబాద్ జనవరి 2 (ప్రజా జ్యోతి)**

చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్నటువంటి డ్రైవర్లకు కనీస వేతనం జీవో నెంబర్ 25 ప్రకారం 18019 రూపాయలు ఇవ్వాలని ఉన్న అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు వారి శ్రమను దోచుకుంటూ జీవో నెంబర్ కు విరుద్ధంగా అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని అన్నారు అలాగే ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కూడా అనేక విద్యాసంస్థలలో లేదు అని అన్నారు కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ



కార్యక్రమంలో చేవెళ్ల మండల స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కిష్టయ్య ప్రధాన కార్యదర్శి అజీమ్, కోశాధికారి శ్రీశైలం ఉపాధ్యక్షులు వెంకటయ్య అర్జున్, సురేష్,. సహాయ కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, బాలస్వామి యూనియన్ మండల నాయకులు కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ**

**వనపర్తి, జనవరి 02 (ప్రజా జ్యోతి):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన నూతన మండల అధ్యక్ష ఎన్నికపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ.. వనపర్తి రూరల్ మండలం బిజెపి సభ్యత్వ నమోదు, క్రియాశీల సభ్యత్వ నమోదులో జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. బూత్ కమిటీలు, మండల జిల్లా, రాష్ట్ర నాయకుల సమన్వయంతో ముందుకు వెళ్లారని ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. గ్రామాలలో అమలు చేస్తున్న బిజెపి సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డు మెంబర్ సింగిల్ విండో ఎన్నికలలో అధికార పార్టీకి దిమ్మ తిరిగేలా బిజెపి జెండా ఎగురవేయాలని తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీకి మద్దతుగా నిలిచిన 63 వేల మంది ఓటర్లను మరొక్క మారు స్థానిక ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా



పరిషత్ చైర్మన్ ఆర్.లోక్నాథ్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. పురుషోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు వనపర్తి మండల పరిశీలకులు జిల్లా కార్యదర్శి బోయెల్ల రాము జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు మండల అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు సుదర్శన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ రాజేందర్ కుమారి అంజి వెంకటేష్ నాయక్ చిన్నయ్య యాదవ్ సత్యనారాయణ రావు బూత్ కమిటీ అధ్యక్షులు సోమన్న అంజి తిరుమలేష్ నాగరాజు రామకృష్ణ కరుణాకర్ కుమార్ లక్ష్మారెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే కార్యక్రమం

**వనపర్తి, జనవరి 02 (ప్రజా జ్యోతి):**

గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, పిల్లలు (0–5 సంవత్సరాలు), యుక్తవయస్సులో ఉన్న బాలికలపై దృష్టి సారించే కమ్యూనిటీ భాగస్వామ్య కార్యక్రమం గురువారం వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట 1వ అంగన్వాడి సెంటర్లో జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ మాట్లాడుతూ.. స్త్రీ గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన ఆహారం, ఆకుకూరలలో ఉన్న పోషకాహారాలు గురించి గర్భిణీలకు బాలింతలకు వివరించారు. బాలింతలు ఆరు నెలల వరకు పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని తల్లిపాల ప్రాముఖ్యత ఆవశ్యకత గురించి తెలిపారు. ఆరు నెలలు దాటిన పాపకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ, సూపర్వైజర్ భారతి, అంగన్వాడి టీచర్ రామ చంద్రమ్మ, ఆయా ఉమ బాయ్, ఆశ వర్కర్ పారిజాత, గర్భవతులు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# జిల్లా అక్షరాస్యత పెంపుదలలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి: డి ఐ ఈ ఓ ఎం.హృదయరాజు

గద్వాల జనవరి 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం.హృదయ రాజు గురువారం తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యాపకుల హాజరు రిజిస్టర్, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు ఇంటర్నల్ పరీక్షల నిర్వహణ, ఉత్తీర్ణత శాతాలను పరిశీలించడం జరిగింది.అదే విధంగా విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా అక్షరాస్యత పెంపుదలలో భాగంగా చేపట్టిన ఎన్ఎల్పి ప్రోగ్రాములో విద్యార్థులు భాగస్వామ్యమై ప్రతి ఒక్క విద్యార్థి వారి గ్రామాలలో కనీసం ఇద్దరు చొప్పున నిరక్షరాశులను అక్షరాశులు చేసే విధంగా ప్రయత్నిం చాలన్నారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా తయారుచేసిన ప్రత్యేక ప్రాఫార్మాలను విద్యార్థులకు అందించి వారు గ్రామాలలో విద్యను బోధించే విధంగా అధ్యాపకులు పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా రాబోయే పరీక్షలకు విద్యార్థులు 90 రోజుల ప్రణాళికను కచ్చితంగా వినియోగించుకుని పెరిగే విధంగా చూడాలన్నారు అదేవిధంగా వెనుకబడిన విద్యార్థులపై మరియు కళాశాలకు రెగ్యులర్గా రాని



విద్యార్థులపై అధ్యాపకులు ప్రత్యేక ప్రణాళికలతో శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసింహులు అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి ,గోవర్ధన్ శెట్టి, దేవసేనారెడ్డి,శ్రీనాథ్, కమలహాసన్ రవి,ప్రకాష్ శెట్టి అధ్యాపకేతర సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# అమరుల ఆశయాలను సాధించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు

వనపర్తి, జనవరి 02 (ప్రజా జ్యోతి):
ప్రజల కోసం పోరాడిన అమరుల ఆశయాలను సాధించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు, నేతలు పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వర్ధన్, వనపర్తి సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి డి చంద్రయ్య వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పట్టణ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, రమేష్, శ్రీరామ్, గోపాలకృష్ణ, శ్రీహరి, రవీందర్, పృథ్వినాదం మాట్లాడారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నో కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారనీ, ఫలితంగా కార్మికులకు అనుకూలంగా పలు చట్టాలు వచ్చాయన్నారు. 1957 మహారాష్ట్ర నాగపూర్ నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారనీ, పేద ప్రజల్లో ఆయనకున్న పట్టుకు ఆ గెలుపు నిదర్శనమని అన్నారు. ప్రజా పోరాటాల్లో 20 సార్లు అరెస్ట్ అయ్యారని, 4 ఏళ్లు జైలు జీవితం గడిపారన్నారు. చనిపోయిన రోజు ఆయన ఐదు జతల దుస్తులు, బూట్లు, కొన్ని పుస్తకాలు మాత్రమే ఆస్తిగా లభించాయని, నిరాడంబరతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. జనవరి1, 2016 న ఆయన మరణించారన్నారు. జీవిత చరమాంకం వరకు ఎర్రజెండా పట్టి ప్రజల కోసం పనిచేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి కార్యకర్త కొనసాగించాలన్నారు. డి చంద్రయ్య వనపర్తి డివిజన్ కార్యదర్శిగా, సిపిఐ వనపర్తి జిల్లా తొలి కార్యదర్శిగా



పనిచేశారన్నారు. తాపీ మేస్త్రి గా జీవితాన్ని ప్రారంభించి జిల్లా కార్యదర్శిగా ఎదిగారన్నారు. వనపర్తి లో ప్రజా పోరాటాలకు కేరాఫ్ అడ్రస్ గా చంద్రయ్య నిలిచారన్నారు. పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు భూముల కోసం పోరాడారన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం నిర్మాణం ఆయన కృషివల్లే జరిగిందన్నారు. జిల్లా పార్టీ ఆయన పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన పని చేయటమే మనం అర్పించే నిజమైన నివాళి కాగలదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జె. చంద్రయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉపాధ్యక్షుడు శ్రీరామ్, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, ఏఐవైఎఫ్ నేత లక్ష్మీనారాయణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, సిపిఐ సీనియర్ నాయకులు చిన్న కురుమన్న, పృథ్వి నాదం తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిన్ స్టూడెంట్ కి ఆర్థిక సాయం

వనపర్తి, జనవరి 02 (ప్రజా జ్యోతి):
నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకుని యం.బి.బి.యస్ లో సీటు సాధించి ఈ విద్యా సంవత్సరం మెడిసిన్ చదువుతున్న వనపర్తికి చెందిన కృతిక కు స్థానిక హరిజనవాడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సూర చంద్ర శేఖర్ గురువారం ఆర్థిక సాయం అందజేశారు. కృతిక తండ్రి ఆంజనేయులు ఆటో డ్రైవర్ ఉంటూ కూతురు బాగా చదువుకోవాలని ప్రోత్సహించాడు. పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలలో, ఇంటర్మీడియట్ ఒక ప్రైవేట్ కళాశాలలో చదివిన కృతిక స్వశక్తితో కష్టపడి చదివి కరీంనగర్ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. ఈ విషయాన్ని సూర చంద్ర శేఖర్ వాట్సాప్ గ్రూప్ లలో తన మిత్రులకు తెలియజేయగా నార్వే దేశంలో ఉంటున్న ఆయన మిత్రుడు బాల వర్ధన్ రెడ్డి స్పందించి 20వేల రూపాయల ఆర్థిక సహాయం కృతిక కు పంపారు. ఈ మధ్య సెలవులపై ఇంటికి వచ్చిన కృతికకు గురువారం తమ పాఠశాల విద్యార్థుల మధ్య ఆ డబ్బును కృతికకు అందజేసి కృతిక పట్టుదల, కృషిని అభినందించారు. ఈ



కార్యక్రమంలో ఎంఈఓ లు మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు గణేష్ కుమార్, సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీనివాసరావు, హరిప్రసాద్, కవి జనజ్వాల, గంధం నాగరాజు, బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు రవి కుమార్, చిన్నయ్య, అరవింద్, విజయ భాస్కర్, రుక్మద్దీన్, వరలక్ష్మి, రంగ నాయకమ్మ తదితరులు పాల్గొని అభినందించారు.

# మన్నర్రి గ్రామంలోని 8వ వార్డులో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

జనవరి 2(ప్రజా జ్యోతి)
మన్నర్రి గ్రామంలోని 8వ వార్డులో అండర్ డ్రైనేజీ పనుల కు శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్ సుహాసిని సత్యనారాయణ జిల్లా అధికార ప్రతినిధి



శ్రీధర్ రెడ్డి బిజెపి నాయకులు, డిప్యూటీ సర్పంచ్ గోపాల్, మాజీ డిప్యూటీ చంద్రశేఖర్ రెడ్డి, రాజీవరెడ్డి, మైపాల్ రెడ్డి, నర్సింలు గౌడ్, మల్లారెడ్డి, శంకరయ్య, బందయ్యా, సురేష్ గౌడ్, చోటు, బేగరి అంజయ్య,జటని ప్రవీణ్, నరేష్, చాగంటి నరేష్, చాగంటి నర్సింలు, చాగంటి బిక్షపతి, చాగంటి అర్జునయ్య, మంగలి నరసింహులు, జటని శ్రీకాంత్, చాకలి వెంకటేష్, రామ చంద్రయ్య, కారోబార్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోదాదేవి పూల మాల కైంకర్య సేవలో మున్సిపల్ కౌన్సిలర్ దంపతులు



వనపర్తి, జనవరి 02 (ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా 33వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దంపతులు ఉంగ్లం అలేఖ్య తిరుమల్ గోదాదేవి పూలమాల కైంకర్య సేవలో పాల్గొన్నారు. గురువారం స్వామి వారికి పల్లకి సేవ ఆలయ అర్చకులతో తిరుప్పావై పాశురాలు వేదమంత్రాలతో పుష్పా అర్చన హారతులు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీ అయ్యలూరి రంగనాథచార్యుల సమక్షంలో గోదాదేవి వ్రత మహోత్సవాలు విశేషంగా నిర్వహిస్తూ భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారని తిరుమల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



అడ్డాకుల, జనవరి 02 (ప్రజా జ్యోతి)
గత 35 రోజుల నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామిని పూజించి మాలధారణ ధరించి నియమ, నిష్టలతో ఉన్న అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలకు బయలుదేరారు. ఉదయం అడ్డాకుల మండల కేంద్రంలోని శ్రీ షిరిడి, శివాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు, అభిషేకం చేసిన తర్వాత ఇరుముడి ధరించి శబరిమలకు వెళ్లారు. అయ్యప్ప మాల ధరించిన స్వాముల కుటుంబ సభ్యులకు, అయ్యప్ప స్వామి భక్తులకు దేవాలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

## టి పి యు ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ 2025.



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి)

మండల ఎమ్మార్వో కార్యాలయంలో తెలంగాణ ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను ఎంఈఓ గణేష్ కుమార్. ఎంపీడీవో రమణారావు.లు ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో మండల టిపి యూఎస్ మండల అధ్యక్షుడు శివ రాముడు .సీనియర్ సభ్యులు విజయవర్ధిని. రమణమ్మ .అనూష .మధు. రవి .ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**- ఘనంగా జన్మదిన వేడుకలు**



జడ్చర్ల డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)

జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం రోజు జడ్చర్ల నియోజకవర్గంలోని ఎమ్మెల్యే నివాసంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇంతియాజ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 31 రోజు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే అందుబాటు లోకి లేకపోవడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు మహమ్మద్ షకీల్,మహమ్మద్,సయ్యద్ ఫహాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేట డీపీఆర్ఓ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి02:

నారాయణపేట జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ (డిపిఆర్ఓ ) కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. 2025 కొత్త సంవత్సర కేక్ ను డిపిఆర్ఓ ఎం.ఏ. రషీద్ కట్ చేసి కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో జీవించాలని డిపిఆర్ఓ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్టూరులో ఉప సొసైటీ ఏర్పాటు చేయాలి సింగిల్ విండో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి.

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి)

జిల్లా సహకార అధికారి ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్ వనపర్తిలో పిఎసిఎస్ కొప్పునూరు డైరెక్టర్ హాజరు కావడం జరిగింది .ఈ సందర్భంగా వెల్టూర్ సింగల్ విండో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రసాద్ రావు డి సి ఓ దృష్టికి వెల్లటూరు గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. కొప్పునూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సొసైటీ నుండి సబ్ సెంటర్ వెల్లటూరుకు ఇవ్వాలని కోరారు జిల్లా సహకార అధికారి సానుకూలంగా స్పందించి సీఈవో నాగరాజ్ కు చెప్పడం జరిగింది వెల్లటూరు గ్రామంలో సబ్ సొసైటీ ఏర్పాటు చేయడం వలన రైతులకు ఫర్టిలైజర్ కొనుగోలు చేయడానికి అనుకూలంగా ఉంటుందని రవాణా ఖర్చులు తగ్గుతాయని సమయం ఆదా ఉంటుందని శ్రీకాంత్ రెడ్డి డి సి ఓ కు తెలిపారు ఈ సబ్ సెంటర్ ఏర్పాటు వలన వెల్లటూరు తో పాటు అయ్యవారిపల్లి. కాలూర్. చెల్లపాడు. వెంకటాంపల్లి .చిన్న మార్ రైతులు ఫర్టిలైజర్ కొనుగోలు చేయడానికి సౌకర్యవంతంగా



ఉంటుందని విన్నవించారు .ఈ కార్యక్రమంలో సీఈవో నాగరాజు తో పాటు డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి భగవంతు తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు పెద్ద ఆదిరాల విద్యార్థి

జడ్చర్ల : జనవరి 2 (ప్రజా జ్యోతి)

జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలకు జడ్చర్ల మండలం లోని పెద్దఅదిరాల పాఠశాల విద్యార్థి యు పవన్ ఎంపిక య్యాడు పాఠశాల విద్యార్థి యూ,.పవన్ మండల పరిధిలోని పెద్దఅధిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్నాడు గత నెల 7-9 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 (సాఫ్ట్ బాల్ )రాష్ట్ర స్థాయి పోటీలలో. మహబూబ్ నగర్ జిల్లా జట్టు తరఫున పాల్గొని మంచి ప్రతిభను కనబరచి తెలంగాణ రాష్ట్ర జట్టు కు ఎంపిక అయ్యాడని పాఠశాల జిహెచ్ఎం క మల్లయ్య, పిడి మోయిన్ తెలిపారు. ఈ నెల 7 నుంచి 9 వరకు మహారాష్ట్ర (జల్గావ్) లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పల్గొనుటకు బయలుదేరుతున్న సందర్భంగా విద్యార్థి పవన్ ను పాఠశాల ఉపాధ్యాయులు. జె,మధు, కె, చంద్ర శేఖర్,జె, నార్య నాయక్, శ్యాం సుందర్. వెంకటయ్య గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య మాట్లాడుతూ జాతీయ స్థాయి



పోటీలలో మంచి ప్రతిభను కనబరచి జాతీయ జట్టులో స్థానం సంపాదించి దేశం తరఫున ఆడెందుకు జాతీయ జట్టులో చోటు సంపాదించాలని తద్వారా తెలంగాణ రాష్ట్రానికి జిల్లాకు పెద్దదిరాల పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని సూచించారు. రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయస్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థి నే తీర్చిదిద్దిన పాఠశాల పిడి మోయిన్ ను ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## సమిష్టి కృషితో జిల్లాను ముందు వరుసలో ఉంచుదాం



**- జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి జరగాలి**

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ జనవరి 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

కొత్త సంవత్సరంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను సమిష్టి కృషితో ముందు వరుసలో ఉంచుదామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నూతన 2025 సంవత్సర శుభాకాంక్షలను కలెక్టర్ బాదావత్ సంతోష్ కు కలెక్టరేట్ వివిధ శాఖల ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా అధికారులు చిన్న ఓబులేసు, రామ్ లాల్, స్వరాజ్యలక్ష్మి, రామ్మోహన్రావు, ఖాజా అప్సర్ అలీ, శ్రవణ్ కుమార్, రమాదేవి, శ్రీనివాసరెడ్డి, సీతారాం నాయక్, ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏవో



చంద్రశేఖర్, పలువురు పాత్రికేయులు కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...ఈ నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి మంచి జరగాలన్నారు.యువత సన్మార్గంలో పయనిస్తూ ,మంచి దిశగా వెళ్లడంతో పాటు, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై దృష్టి సారించాలన్నారు. అలాగే 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.జిల్లా అధికారులు అందరూ కలిసికట్టుగా పనిచేసి జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా సూచించారు. వివిధ శాఖల సిబ్బంది, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, తాహసిల్దారులు తదితరులు కలెక్టర్కు కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# నేడు మఖ్తల్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**– హాజరుకానున్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**
**– రైతులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలి– ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 02 (ప్రజా జ్యోతి):

ఎప్పుడెప్పుడా అని మక్తల్ నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న మక్తల్ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధమైంది. శుక్రవారం రోజు ఉదయం 11:15 నిమిషాలకు జరిగే మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. మంత్రి బిజీ షెడ్యూల్ లో భాగంగా శుక్రవారం రోజు ఉదయం 9 గంటలకు మక్తల్ పట్టణ శివారులోని పెద్ద చెరువు సమీపంలోని దండు క్రాసింగ్ వద్దకు చేరుకుంటారని, అక్కడికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని సూచించారు. అనంతరం అక్కడి నుంచి భూత్పూర్ గ్రామానికి మంత్రి వెళ్లి అక్కడ పునరావస పనులపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని అన్నారు. అనంతరం 11 గంటలకు మక్తల్ మార్కెట్ కార్యాలయం వద్ద జరిగే నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి జూపల్లి తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు,ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా గవినోళ్ల రాధా లక్ష్మారెడ్డి , వైస్ చైర్మన్ గా గణేష్ కుమార్ ఇతర సభ్యులు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మంత్రి భోజనం చేసుకొని మధ్యాహ్నం రెండు గంటలకు దేవరకద్ర నియోజవర్గంలో జరిగే కార్యక్రమాలకు



జూపల్లి కృష్ణారావు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా నియోజవర్గంలోని సమస్యలతో పాటు ముంపు గ్రామాలైన భూత్పూర్ ,నేరేడు గోమ్ లకు సంబంధించి ఇంకా నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉందని దీనిపై మంత్రితో చర్చిస్తామని తెలిపారు. ఇప్పటికే ముంపు గ్రామాలైన అనుగొండ, అంకెనపల్లి దాదన్ పల్లి లకు ముంపు కింద ఇంకా నిధులు కేటాయించాల్సిందని, అదేవిధంగా సంగంబండ ఉజ్జలిలకు సైతం కొన్ని నిధులు పెండింగ్లో ఉన్నాయని, అన్నింటిపైన మంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి ,గవినోళ్ల గోపాల్ రెడ్డి, ఏ రవికుమార్, గాయత్రి అనిల్, శివరాం రెడ్డి , అబ్దుల్ రెహమాన్, శంషుద్దీన్, అస్మద్దీన్, నాగరాజ్ , కావలి రాజేందర్ ,బోయ నరసింహ, గడ్డం రమేష్, చెన్నయ్య గౌడ్, గుంతలి రవి, వేణు గౌడ్, మల్లేపల్లి రవీందర్, వాకిటి భాస్కర్ , అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయానికి కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలి

**–సాహితి అకాడమి ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి**

నాగర్ కర్నూల్, జనవరి 02 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ భవనానికి ప్రముఖ కవి దశాధిక గ్రంథకర్త కీ.శే.కపిలవాయి లింగమూర్తి మూర్తి పేరు పెట్టాలని ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ముచర్ల దినకర్, సీనియర్ జర్నలిస్ట్ కందికొండ మోహన్, సామాజిక కవి ఎదిరేపల్లి కాశన్న, కపికవాయి ఆనంద వర్ధన్, బండి బంగారయ్య ల ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని మంత్రి చాంబర్లో వినతిపత్రం అందించారు .అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కు, సంబంధిత శాఖల అధికారులకు మీ వినతిని పంపించి గ్రంథాలయానికి కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టేలా కృషి చేస్తానన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

**–జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

నాగర్ కర్నూల్, జనవరి 02 ప్రజా జ్యోతి

విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు.గురువారం నాగర్కర్నూల్ పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి విద్యార్థుల భోజనం కోసం వండిన వంటకాలను,స్టోర్ రూమ్,డార్మెటరీహాల్ తనకి చేసిన అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం,యూనిఫారాలు అందించాలని, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులు అనాథ పిల్లలు ఉన్నారని,వారిఆరోగ్య,ఆహార విషయాల్లో జాగ్రత్త వహించాలని సిబ్బందిని ఆదేశించారు.సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో రావాలని, విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని సూచించారు.



## ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు షెడ్యూల్ విడుదల

**–జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

డిసెంబర్ 02 ప్రజా జ్యోతి



తెలంగాణ ఓపెన్ స్కూల్ టాస్ లో చదివే అభ్యర్థులకు సంబంధించిన పరీక్షల ఫీజు చెల్లింపు షెడ్యూల్ను ప్రకటించడం జరిగిందని ఓపెన్ స్కూల్లో టెన్త్ ఇంటర్ చదివే వారు ఏప్రిల్, మే నెలలో రాసే ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం జనవరి 9వ తేదీ నుండి జనవరి 22వ తేదీ వరకు అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు ఆన్లైన్లో చెల్లించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అపరాధ రుసుము రూ.25 ఆలస్య రుసుముతో ఈ నెల 29 వరకు,రూ.50 ఆలస్య రుసుముతో ఫిబ్రవరి 3 వరకు ఫీజు చెల్లిం చవచ్చని, ఫిబ్రవరి 6వ తేదీ వరకు హాల్ టికెట్లు జారీ చేయనున్నట్లు డీఈఓ తెలిపారు.

## పాలమూరు విసీని కలిసిన పాలెం అటానమస్ డిగ్రీ అధ్యాపకులు



నాగర్ కర్నూల్, జనవరి 02 ప్రజా జ్యోతి

పాలెం అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు గురువారం పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.ఎన్ శ్రీనివాస్ ను,రిజిస్టార్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాములు, వైస్ ప్రెసిడెంట్ పర్మాల శ్రీనివాసులు, నాగరాజు, డాక్టర్ సుప్మ, వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లు పట్టివేత

**–ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు**

అలంపూర్, డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 02:



అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం,కర్నూలు నుండి గద్వాల్ కి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు తేదీ 02-1-2025 నాడు రాత్రి 1: 35 గం" ల సమయములో ఇటిక్యాల పోలీస్ వారు ఎర్రవల్లి చౌరస్తాలో వెహికల్స్ చెకింగ్ చేస్తుండగా ఆ సమయంలో కర్నూల్ నుండి గద్వాలకు రెండు టిప్పర్లు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా వారి యొక్క టిప్పర్లను చెక్ చేయగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఆ టిప్పర్లను ఇటిక్యాల పిఎస్ కు తరలించారు. టిప్పర్ల నెంబర్స్

1) ఏపీ 07,టి జె 2788.

2) ఏపీ02 టిసి 0006 వాటి పై కేసు నమోదు చేయడం జరిగింది మరియు టిప్పర్ల డ్రైవర్స్ బెక్కం సురేష్,షేక్ గోకార్ భాష వారిమీద కేసు నమోదు చేసినటు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన మాజీ సర్పంచ్ దశరథ వెంకటయ్య చాన్ పాషా



**బషీరాబాద్ జనవరి 02 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం మాజీ సర్పంచులు మంతటి సర్పంచ్ దశరథ, కాశీంపూర్ సర్పంచ్ వెంకటయ్య, పర్వతపల్లి సర్పంచ్ చాన్ పాషా గురువారం రోజు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపురంగా కలిసి గ్రామ అభివృద్ధికై ఎనర్జీ ఎస్, మరియు ఎంపీ నిధులు గ్రామాలలో పలు అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని ఎంపీ ని కోరడమైనది ఇట్టి విషయంపై ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గ్రామాల అభివృద్ధి చేసుకోవడానికి నిధులు ఇస్తా అభివృద్ధి చేసుకొండని అని సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య పురిటీ నొప్పులతో బాధపడుతున్న ఆవు



**మోమిన్ పేట్ జనవరి 2 (ప్రజా జ్యోతి )**

మోమిన్ పేట్ మండలలేగను కాపాడాలని ఎంతోప్రయత్నం చేసినప్పటికీ కూడా లాగా తల్లి కడుపులో లేగ తల ఒడి తిరగడం వలన మరణించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిధిలో ఫంక్షనహాల్ పక్కన ఆవు పురిటినొప్పులతో భాదపడుతున్నా ఆవును కాపాడడానికి మధ్యాహ్నం ఒంటిగంట నుండి నాలుగు గంటల వరకు ప్రయత్నం చేసి తల్లిని కాపాడారు.దూడ తల లోపాల వంకర వెళ్లడం వలన దూడ మరణించడం జరిగింది. ఆవు క్షేమంగానే ఉంది డాక్టర్ గీత తన సిబ్బందితో వెళ్లారు

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి**

**బషీరాబాద్ జనవరి0 2 ప్రజా జ్యోతి**



తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని గురువారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్ బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి భీమయ్య , తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు క్యాలెండర్ ని ఆవిష్కరించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ జనవరి 02 ప్రజా జ్యోతి**

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ని క్యాంప్ ఆఫీస్ నందు గురువారం రోజు మర్యాదపూర్వకంగా పిఆర్టియు వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పి ఆర్ టి యు బషీరాబాద్ మండల క్యాలెండర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగానికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. పిఆర్టియు సంఘం పెద్ద సంగమని పి ఆర్ టి యు ద్వారా అనేకమైన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమయ్యాయి తెలిపారు. బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు మంచి విద్యను అందించి వికారాబాద్ జిల్లా పేరు నిల్పాలని అన్నారు. ప్రాథమిక సభ్యులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి



రవీందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రవికాంత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అయుబ్ జిల్లా బాధ్యులు నాగరాజు నర్సింలు మండల కార్యవర్గ సభ్యులు భీమప్ప, ఎల్లప్ప , తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి02 (ప్రజా జ్యోతి):**

జిల్లాలో కొత్త మెనూ ప్రకారం,నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కలెక్టర్ చాంబర్ లో ఎస్సి, బిసి, మైనార్టీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో కొత్త మెనూను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్స్ లో ప్రతి రోజు నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు రుచి కరమైన వంట చేయడం కోసము అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడము, వంట సామాగ్రి ఏర్పాటు, వంటకు ఉపయోగించే సరుకులు కూరగాయలు అన్నింటిలో నాణ్యత పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాఖల వారిగా రేట్ చాట్ ప్రాకారము కొత్త మెనూను పాటించాలని అధికారులకు ఆదేశించారు. హాస్టల్స్ లో మైనర్ రిపైర్స్ పూర్తి చేయాలనీ, విద్యార్థులకు త్రాగునీరు, టై లెట్స్ , ఫ్యాన్స్ , కిటికీలు, డోర్స్ అన్నింటిని పూర్తి చేయాలనీ ఆదేశించారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లా లో కుక్కల బెడద నివారించడానికి జిల్లాలోని 4 మున్సిపాలిటీలలో 4 ఎబిసి సెంటర్స్ నెలకొల్పి స్తానిక పశువైద్యులచే కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్స్ చేశామని అన్నారు. ఇప్పటి వరకూ 700 వరకు వీధి కుక్కలలో జనన



నియంత్రణ ఆపరేషన్స్ పశు వైద్యులు చేశారని తెలిపారు. వీది కుక్కలను పట్టడానికి ఆంధ్రా ప్రాంతానికి చెందిన అనుభవజ్ఞులైన వ్యక్తులను నియమించామని, పట్టిన కుక్కలను ఉంచడానికి 4 సెంటర్లలో ఒకొక్క చోట 50 కుక్కలను పెట్టడం కోసం ప్రత్యేకంగా బోనులు తయారుచేయించి అందులో కుక్కలను విడివిడిగా ఉంచి ఆపరేషన్స కు ముందు ఆపరేషన్స్ తర్వాత 5 రోజుల వరకు ఆహారం నీరు మందులు ఇచ్చి ఆ తర్వాత వాటి వాటి ప్రాంతలలో విడిచిపెడతారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ,డి ఆర్ డి ఓ శ్రినివాష్, ఎస్సి అభివృధి అధికారి మల్లేశం, బిసి అధికారి ఉపేందర్,గిరిజిన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, మైనార్టీ అధికారి హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు పీఎం కిసాన్ ద్వారా బ్యాంకు రుణాలు



**- జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం.వెంకయ్య**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 02(ప్రజా జ్యోతి):**

మత్స్య కారులకు పిఎం కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం వెంకయ్య తెలిపారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల మత్స్య సహకార సంఘం మత్స్య కారులకు కేసిసి కార్డ్స్ పై అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి గలవారు మీ ఖాతా ఏ బ్యాంకులో వుంటే అ బ్యాంకును సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని



వివరించారు. ఈ పీఎం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పొందే రుణాలకు 2 శాతం వడ్డీ తక్కువగా అందజేయడంతో పాటు వాయిదాలు సకాలంలో చెల్లించితె అదనంగా ఇంకో 3 శాతము వడ్డీ తక్కువ చేస్తారని అన్నారు. వికారాబాద్ జిల్లా లోని మత్స్యకారుల అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. దరఖాస్తులు జిల్లా మత్స్య శాఖ అధికారి కార్యాలయం వద్ద పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా పశు సంవర్ధక అధికారి డా.సదానందం, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఎల్.లక్ష్మయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో దినపత్రిక ప్రారంభోత్సవం

- చౌడాపూర్ మండల తహసీల్దార్ ప్రభులు..
- నైతికత పారదర్శకతకు మార్గదర్శి జర్నలిజం..
- మండల విద్యాధికారి రామ్ చందర్..

**చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి) జనవరి 02 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో దినపత్రికల్లోనే ఆంధ్రప్రభ గొప్ప చరిత్ర కలిగి ఉందని చౌడాపూర్ తహసీల్దార్ ప్రభులు,మండల విద్యాధికారి రామ్ చందర్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్వాతంత్రం రాకముందే వార్తల రూపంలో పాఠకుల ముందుకు వచ్చిన పత్రిక ఆంధ్రప్రభ అని,దినపత్రికలు ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి ప్రజా సమస్యలను ప్రచురించి జవాబుదారీగా ఉండాలని అన్నారు.గురువారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రభ రిపోర్టర్ నర్సింహ్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్స్ ను మండల తహసీల్దార్ ప్రభులు,డిప్యూటీ



తహసీల్దార్ వెంకట చారి,విద్యాధికారి రామ్ చందర్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సినియర్ అసిస్టెంట్ లింగప్ప,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బంధయ్య,చేవ్వా రమేష్,మాల మహానాడు జిల్లా బి.వెంకటేష్,బి శ్రీను,కావాలి గోపాల్,పత్రిక మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంకతల గ్రామంలో ఆవు కు మగా ఆవు చిన్న

- ( కోల్ లీగ్య ) కుటుంబీకులు ఎంతో సంతోషం చేస్తున్నారని మోమిన్ పేట్ వైద్య అధికారి గీత మేడం చెప్పడం జరిగింది

**మూమెంట్ జనవరి 2 (ప్రజా జ్యోతి)**

జన్మించడంపై తొట్టెల కార్యక్రమం. ఆ రైతుల ప్రేమ అంత ఇంత కాదు. వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండలం ఎన్కతల గ్రామానికి చెందిన కుమ్మరి అంజయ్య - కమలమ్మ (దంపతులు ) రైతుల ఆవు కి ఈ మధ్యనే ఒక మగ ఆవు జన్మనివ్వడం జరిగింది, ఆవు పై ప్రేమతో మానవుడి పుట్టుక తరువాత ఎలా అయితే కార్యక్రమలు చేస్తామో అలాగే వాళ్ళు కూడా ఆవు కి పురుడు పోశారు, నిన్న 21 రోజులు అవుతుండగా తొట్టేలా కార్యక్రమం చెయ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో, విందు భోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, రక రకాల పాటలతో సందడిగా కార్యక్రమం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, స్థానికులు ఆ దంపతులు ఇట్టి కార్యక్రమం ని నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు వాళ్ళని ప్రశంశాలతో కొనియాడారు(గ్రామలలో ప్రజలు పాడి పశువులతో చాలా ప్రేమతో ఉంటారానడానికి ఇదొక ఉదాహరణ గా చెప్పవచ్చు



# మోమిన్ పెట్ ఎంఐఎం మజ్లి స్ పార్టీ నూతన కమిటీ ఎంపిక

- ఎంఐఎం మజ్లి స్ పార్టీ అధ్యక్షునిగా మేరాజ్

**మోమిన్ పెట్ జనవరి 2 (ప్రజా జ్యోతి )**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎంఐఎం మజ్లి స్ పార్టీ నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగిందని ఎంఐఎం వికారాబాద్ జిల్లా కన్వెన్సిఇన్చార్జి మహమ్మద్ ఉస్మాన్అన్నారు గురువారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో నేషనల్ ఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు అసరుద్దీన్ ఓవైసీ ఆదేశాలు మేరకు వికారాబాద్ టౌన్ ప్రెసిడెంట్ దారు సలాం డిస్ట్రిక్ ఇన్చార్జి మహమ్మద్ మూబిన్ ఆధ్వర్యంలోమోమిన్ పెట్ ఎంఐఎం మజ్లి స్ పార్టీ నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోమిన్ పెట్ ఎంఐ ఎం పార్టీ అధ్యక్షులుగా మహమ్మద్ మేరాజ్ జనరల్ సెక్రటరీ జావిద్ కర్ణం జనరల్ సెక్రెటరీ టు డి ఆర్ జావిద్ ఎంపిక చేయడం జరిగింది అని తెలిపారుదారు సలాం హెడ్ క్వార్టర్ నుండి వికారాబాద్ జిల్లాలో ఉస్మాన్ హెడ్ క్వార్టర్లు ఎంఐఎం కార్యకర్తలకు పోస్టులు ఇవ్వడం జరిగిందని తెలిపారు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మజ్లి స్ పార్టీ కార్యకర్తల్లో నాయకుల్లో సంబరాలు చేసుకోవడం జరిగిందన్నారు వచ్చే ఎలక్షన్లలో సీనియర్ కార్యకర్తలు ఎంఐఎం లో హాజీ షేర్ రా అమీర్ ఫరీద్ కాజా ఆజాం గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మండల కేంద్రంలో గుంపులు గుంపులుగా పందులు పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు



**కుల్కచర్ల డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి )**

కుల్కచర్ల మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా పందులు గుంపులు గుంపులుగ ఉన్నాయని వాటిని నియంత్రించాలని ఎన్నిసార్లు గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసిన గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని తమ సమస్యలను జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని వారు కూడా సమస్యను పరిష్కరించలేరని ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన గాని దానికి స్పందన లేదని వారు తెలియజేశారు తమ సమస్యలను ఇప్పటికైనా పట్టించుకోని పందులను నియంత్రించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు...

## కలర్ కోటెడ్ రేకుల తయారీ యూనిట్ ను ప్రారంభం




**పరిగి, జనవరి 02 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణంలో గురువారం యం.ఎన్ కలర్ కోటెడ్ రేకుల తయారీ యూనిట్ ను పరిగి ప్రారంభం అయినది. పరిగి పట్టణంలో ఇటువంటి యూనిట్ ప్రారంభించడం మంచి విషయం అని దీనివలన కొందరికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. అదేవిధంగా యూనిట్ ఓనర్లకు మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూనిట్ యజమానులు షకీల్ కు మున్సిపల్ చైర్మన్ తో పాటు ముఖ్యఅతిథితులకు పూలమాలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, రవీంద్ర మునీర్, టి వెంకటేష్, ఎర్రగడ్డ పల్లి కృష్ణ, ఎదిరే కృష్ణ, మీర్ యూసుఫ్ అలి, అబ్దుల్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మెతుకు ఆనంద్

**మోమిన్ పెట్ జనవరి 2 (ప్రజా జ్యోతి )**



ఈరోజు వికారాబాద్ పట్టణం లోని తన నివాసం లో, 2025 వ సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన వికారాబాద్ జిల్లా BRS పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల BRS పార్టీ అధ్యక్షులు వెంకన్న, కోట్ పల్లి మండల BRS పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ కోట్ పల్లి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మోమిన్ పేట్ మండల యువజన విభాగం అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కోట్ పల్లి మండల యువజన విభాగం అధ్యక్షులు కొండల్ రెడ్డి, నాయకులు తొర్మామిడి అచ్చుత్ రెడ్డి, బంటారం అశోక్ కుమార్, కే గోపాల్, మాల సోమవారం శ్రీనివాస్మో మోమిన్ పేట్ మండల యువ నాయకులు ఐజుబేర్, పర్వేజ్, అజాస్ పాల్గొన్నారు.

# ఆవు సురక్షితం లేగ దూడమరణం

**– పశు వైద్య అధికారి గీత**





మోమిన్ పేట్ జనవరి(ప్రజా జ్యోతి )

పవిత్రమైన గోమాత ఆవు అని దేశవ్యాప్తంగా చెప్పుకుంటారు ఆవు గోమాత అని పిలవడం మన సాంప్రదాయమని పశు వైద్యాధికారి గీతా అన్నారు గురువారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో ఆవు తన కడుపులో పెరుగుతున్న దూడకు జన్మనివ్వటానికి తల్లడిల్లుతున్న ఆవుకు చికిత్స నిమిత్తం పశు వైద్యాధికారి గీత చికిత్స నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆవు గర్భంలో లేగదూడ ప్రసవించడానికి ఆయాస పడుతున్న ఆవుకు పశు వైద్యాధికారి గీత మధ్యాహ్నం ఒకటి గంట నుండి నాలుగు గంటల వరకు ప్రయత్నం చేసిన తల్లిని కాపాడారు కానీ గర్భంలో ఉన్న లేగ దూడ తల లోపలికి వెళ్లడం వలన మరణించడం జరిగిందని ఆమె తెలిపారు ఆవు సురక్షితంగా బాధల నుంచి బయటపడడం జరిగిందని తెలిపారు లేగాదూడ బ్రతికించడానికి ప్రయత్నం చేసిన మరణం తప్ప లేకపోయిందని తెలిపారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు



జహీరాబాద్,జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)

కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముల్తానీ ప్రేమ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మొహమ్మద్ రోషన్ తమ్ముడుగా మిమ్మల్ని అన్నయ్యా అని పిలిచే అదృష్టాన్ని కలిగించిన ఆ భగవంతునికి ముందుగా కృతజ్ఞతలు తెలుపుతు ఒక సన్నని వాగు అలా అలా ప్రవహిస్తూ మహా నదిగా మారినట్లు మీ పయనం నాకు గోచరిస్తుంటు మీరు ఎదిగి మేము ఎదగడానికి ఒక మార్గం చూపడమే కాక వందలాది మండల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచిన మీ సంకల్పం,పట్టుదల, శ్రమ, నీతి నిజాయతీ, సేవా భావం నావంటి ఎందరికో ఆదర్శం. మాచునూర్ మరియు మండల ప్రజల అభిమానాన్ని మూటగట్టు కున్నా కించిత్ గర్వం మీలో కనిపించయని మిమ్మల్ని మండల ప్రజల అభిమాని ఆనందకరం,ఆరోగ్యకరమైన సంపూర్ణ ఆయుష్షుతో, మీరు మరిన్ని విజయాలు చవి చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ముల్తానీని శలువ పూల మాలలతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ నవాజ్ రెడ్డి మొహమ్మద్ షరీఫ్ మొహమ్మద్ రోషన్ మతిన్ ఎండి ఖదీర్ ముస్తఫా ఉమ్మర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని కర్ణాటక కు చెందిన వ్యక్తి మృతి

పరిగి, జనవరి 02 (ప్రజాజ్యోతి):



వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధి హైదరాబాద్ జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనానికి లారి ఎదురుగా వచ్చి ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందాడు. పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం సేడం తాలూకా గుల్బర్గా జిల్లా మల్కేడ్ గ్రామానికి చెందిన శాంత కుమార్ కోట్రికే (36) తన ద్విచక్ర వాహనం పై గురువారం హైదరాబాద్ నుండి తన సొంత గ్రామం మల్కేడ్ కు బయలు దేరాడు. ఈ క్రమంలో 8 గంటల ప్రాంతంలో ప్రాంతంలో ఏబిఎస్ ఫంక్షన్ హాల్ దగ్గర ఫుడ్ పార్క్ హోటల్, లక్ష్మీ నరసింహా నర్సరీ మధ్యలో కర్ణాటక కు చెందిన లారీ అతివేగంగా అజాగ్రత్తగా నడపడం తో ద్విచక్ర వాహనానికి ముందు వైపు నుండి ఢీ కొట్టడంతో శాంత కుమార్ తలకు తీవ్ర రక్త గాయం కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహానికి పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని మృతుడి తండ్రి నర్సప్ప కోట్రికే ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్ఐ తెలిపారు.

# హరిహర నామాలను లిఖించి రామకోటి రామరాజు కుఅందజేసిన లాయర్లు

**– ఈ లిఖిత యజ్ఞంలో పాల్గొనడం మా అదృష్టం బార్ అసోసియేషన్**

రాయపోల్ జనవరి 2 ప్రజా జ్యోతి



శివ, కేశవులకు బేధం లేదని శృంగేరి పీఠం వారు లోక కల్యాణార్థం లిఖిత యజ్ఞం చేపట్టగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వారు శ్రీకారం చుట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి భక్తునిచే లిఖింపజేస్తున్నారు. గురువారం నాడు ఈ లిఖిత యజ్ఞంలో గజ్వేల్ లాయర్లు పాల్గొని రామ, శివ నామాలను అక్కడే లిఖించి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం బార్ అసోసియేన్ అధ్యక్షులు చెన్నరాజు పాండరి మాట్లాడుతూ మాకు సమయం కూడా దొరకదు అలాంటిది రామకోటి రామరాజు వల్ల మేమందరం నామాలను లిఖించి అందించే భాగ్యం కలగడం మా అదృష్టం గా భావిస్తున్నామన్నారు. ప్రతి భక్తునిచే లిఖింపజేస్తున్న రామకోటి రామరాజు పట్టుదల అమోఘం అని లాయర్లు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తుల రాజు, ప్రధాన కార్యదర్శి మర్కంటి శ్రీను, కోశాధికారి నర్సింహా చారి, న్యాయవాదులు, బాల ముకుందర్ రెడ్డి, భాస్కర్, హరికృష్ణ, హరిశంకర్, శ్రీనివాస్, నాగిరెడ్డి, నరేష్ చారి, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు





గద్వాల జనవరి 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు నూతన సంవత్సరం వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి కొత్త ఉత్సాహంతో అన్ని శాఖల అధికారులు పని చేయాలన్నారు. గత ఏడాది తనకు జిల్లాలో పూర్తి చేసిన తొలిసంవత్సరంగా చాలా విలువైన అనుభవాలను అందించిందని తెలిపారు.గత ఏడాది ప్రారంభ స్థాయి నుండి నేర్చుకోవడం జరిగిందని,ఇప్పుడు మరో సంవత్సరం కోసం ప్రణాళికతో,కట్టుదిట్టమైన లక్ష్యాలతో పనిచేస్తామన్నారు. 2024లో వెనుకబడ్డ అంశాలను దృష్టిలో ఉంచుకొని,ఈ ఏడాదికి సమగ్ర ప్రణాళికలతో పనిచేయాలని అధికారులకు సూచించారు.ఒక ఫైల్ కేవలం పత్రం కాదని,అది ఒక జీవితమని ప్రతి ఫైల్ వెనుక ఉన్న భావాలు,అవసరాలు గుర్తించి, నిబంధనలతో పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా, ప్రతి అధికారి తన పాత్రను జవాబుదారీతనంతో విధులను నిర్వర్తించాలని అన్నారు. సృజనాత్మక ఆలోచనలతో, టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించి,వేగంగా,నాణ్యతతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న సేవలు దైవ కార్యమని, అధికారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు,ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదలతో పని చేయాలన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా అధికారులలో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగా రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,ఎ.ఓ. వీర భద్రప్ప,జిల్లా అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.